



RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం






కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 258 సోమవారం, అక్టోబర్ 05 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com


## 'చుట్టమల్లే' పాట డీప్ ఫేక్ మార్ఫింగ్..

# హైదరాబాదులో కేసు నమోదు







**హైదరాబాద్:**
మీడియాలో కలకలం సృష్టించింది. ఈ ఘటనపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జాన్వీని అభ్యంతరకర రీతిలో చిత్రీకరిస్తూ రూపొందించిన ఈ నకిలీ వీడియోపై టాలీవుడ్ ప్రముఖులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ నటించిన 'దేవర' చిత్రంలోని 'చుట్టమల్లె' పాటలో ఉన్న కొన్ని సన్నివేశాలతో అశ్లీల వీడియో రూపొంది ంచారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి, పాట లోని దృశ్యాలను మార్ఫింగ్ చేసి, జాన్వీ కపూ ర్‌ను అసభ్యంగా చూపించేలా ఒక నకిలీ వీడియోను సృష్టించారు. ఈ క్లిప్‌ను సోషల్ మీడియాలో విపరీతంగా సర్క్యులేట్ చేయడం తో ఇది పెద్ద వివాదంగా మారింది. ఈ మార్ఫిం గ్ వీడియోపై 'దేవర' కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నకిలీ వీడియోలు సృష్టించడం, వాటిని ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఈ అకృత్యానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఆయనతో పాటు మెగాస్టార్ చిరం జీవి, విజయ్ దేవరకొండ వంటి పలువురు అగ్ర తారలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. జాన్వీకి తమ మద్దతు ప్రకటించారు. ఏఐ టెక్నాలజీని ఇలాంటి నీచమైన పనులకు వా డుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని, కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

# మానకొండూరు సహకార సంఘంపై అవినీతి నీడ..
# ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తే ఇన్‌చార్జ్ సీఈఓ!

**- సీఈఓ క్యాడరే లేని వ్యక్తికి బాధ్యతలా?**
**అధికారుల తీరుపై రైతులు, సభ్యుల తీవ్ర ఆగ్రహం**



**(జోర్దార్ కరీంనగర్ ప్రతినిధి, )**
మానకొండూరు సహకరసంఘము ఒకవైపు సంఘం క్లిష్ట పరిస్థితిలో ఉందంటూ మొసలి కన్నీరు కారుస్తున్న అధికారులు, మరోవైపు లక్షల్లో కుంభకోణాల చరిత్ర ఉన్న వ్యక్తికి పదవి కట్టబెట్టడం సహకార రంగంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఎలాంటి సీఈఓ క్యాడర్ అర్హత లేని, పైగా గతంలో అవినీతి ఆరోపణలు రుజువైన వ్యక్తిని మానకొండూరు సహకార సంఘం ఇన్‌చార్జ్ సీఈఓగా నియమించడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఈ వివాదాస్పద నియామకంపై అన్నదాతలు, సంఘ సభ్యులు భగ్గుమంటున్నారు.

**?పిఐసి కమిటీ విజ్ఞప్తి.. తెరవెనుక రాజకీయ చక్రాలు!**
?మానకొండూరు సహకార సంఘంలో సీఈఓ బాధ్యతలు చేపట్టేందుకు సంఘంలో ఇతర సిబ్బంది ఎవరూ ముందుకు రాలేదన్న సాకుతో, పాలకవర్గానికి చెందిన పిఐసి కమిటీ జిల్లా సహకార అధికారికి ఒక వినతి పత్రం సమర్పించింది. సంఘం నిర్వహణ పేరుతో మరో సహకార ఉద్యోగిని నియమించాలని కోరినప్పటికీ, తెరవెనుక జరిగిన రాజకీయ ఒత్తిళ్లతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

**అసలు నిబంధనలకు విరుద్ధంగా నియామకం**
క్యాడర్ లేని ఉద్యోగి మానకొండూరు సంఘానికి ఇన్‌చార్జ్‌గా నియమితులైన స్వామిరెడ్డి గతంలో ఊటూరు సహకార సంఘంలో కేవలం ఒక సాధారణ ఉద్యోగి మాత్రమే. ఆయనకు కనీసం సీఈఓ క్యాడర్ అర్హత కూడా లేదు. నిరూపితమైన అవినీతి రికార్డులు గతంలో ఊటూరు సంఘంలో పనిచేస్తున్న సమయంలో స్వామిరెడ్డిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆ సంఘం పాలకవర్గ సభ్యులు ఫిర్యాదు చేయడంతో 51, 52 ఎంక్వయిరీ నిర్వహించారు. ఈ విచారణలో ఆయన లక్షల్లో కుంభకోణానికి పాల్పడినట్లు స్పష్టంగా తేలింది. ఈ మేరకు జిల్లా సహకార అధికారుల వద్ద ఆయనపై అవినీతి రికార్డులు కూడా పక్కాగా నమోదై ఉన్నాయి.

**మిగిలిన నిధులపై కన్నేసారా?**
ఇప్పటికే అనేక వివాదాలు, తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న మానకొండూరు సహకార సంఘానికి.. ఇలాంటి మచ్చపడిన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా పంపడం వెనుక పెద్ద ఎత్తున కుట్ర జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లతోనే స్వామిరెడ్డిని ఊటూరు నుంచి మానకొండూరుకు బదిలీ చేయించుకున్నారని, సంఘంలో మిగిలి ఉన్న నిధులను కూడా దారి మళ్లించడానికే ఈ ఎత్తుగడ వేశారని వారు తీవ్రంగా మండిపడుతున్నారు.

**రైతులు, సంఘ సభ్యుల ప్రధాన డిమాండ్లు:**
వెంటనే నియామకం రద్దు చేయాలి వివాదాస్పద చరిత్ర, లక్షల రూపాయల కుంభకోణాల రికార్డులున్న స్వామిరెడ్డి నియామకాన్ని అధికారులు తక్షణమే రద్దు చేయాలినిష్పక్షపాత వ్యక్తికి బాధ్యతలు అవినీతి మరకలు లేని, నిజాయితీ గల వేరే సహకార డిపార్టుమెంట్ ఉద్యోగికి మాత్రమే ప్రస్తుత విచారణ పూర్తి అయ్యేంతవరకు సీఈఓ బాధ్యతలు అప్పగించాలి. అధికారులు ఇప్పటికైనా తమ ధోరణి మార్చుకోకపోతే, . అవినీతిపరులకు పెద్దపీట వేస్తున్న ఈ వివాదంపై సహకార శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారనేది ఇప్పుడు వేచి చూడాల్సి ఉంది. సహకార శాఖ అధికారులుఅవినీతి నిరూపితమై, రికార్డుల్లో నేరం రుజువైన వ్యక్తిని కీలక పదవుల్లో కూర్చోబెట్టడమేనా మీ సుపరిపాలన? రైతుల సంక్షేమం గాలికొదిలి, అవినీతికి ద్వారాలు తెరుస్తున్న ఈ తీరుపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సంఘ సభ్యులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఓటమి భయంతోనే ఉపఎన్నికలను

# అడ్డుకుంటున్నారు



**హైదరాబాద్, అక్టోబర్ 04:**
ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని ఎంపీ డీకే అరుణ తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సిగ్గులేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఆ ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అద్భుత పాలన అందిస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఎందు కు భయపడుతున్నారని ప్రశ్నిం చారు. పాలనపై నమ్మక ముంటే, ఫిరాయింపు ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి ఉపఎన్నికల్లో పోటీకి నిలబెట్టాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ లోపాయికారీ ఒప్పందంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని తీవ్రంగా అప్పులపాలు చేశాయని, అభివృద్ధిని కుంటుపరిచాయని డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఖైరతాబాద్ సీటును బీజేపీ గెలుచుకుందని, రాబోయే రోజుల్లోనూ అక్కడ కమలం జెండానే ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తోందని స్పష్టం చేశారు. స్వార్థ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదని డీకే అరుణహెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి

# చంద్రబాబుకు పంపిస్తున్నాడు



- **రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్**
- **రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న**

**హైదరాబాద్, అక్టోబర్ 04:**
రాష్ట్రం కరువుతో అల్లాడుతోందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తక్షణమే కరువు మండలాలను ప్రకటించాలం టూ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు 20 అడుగులు పడిపోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణ యాగం చేసినా.. వర్షాలు పడక పోవడంతో ఆయన చేతులెత్తేశారని వ్యంగ్యంగా అన్నారు. ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో 6 గంటలకు మించి విద్యుత్ ఇవ్వడం లేదని రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. విద్యుత్ కోతలు నిరూపిం చేందుకు సీఎం రేవంత్ స్వగ్రామం కొండా రెడ్డిపల్లికి రమ్మన్నా వస్తానంటూ ఆయనకు కవిత సవాల్ విసిరారు. ప్రభుత్వం ఏం చేసైనా రైతులకు కరెంట్ ఇచ్చి తీరాల్సిందేనని సీఎం రేవంత్‌కి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నదుల్లో నిండుగా నీళ్లున్నా రాష్ట్రంలోని ప్రాజెక్టులను వాటితో నింపలేదని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని టీఆర్ఎస్ చీఫ్ కవిత ప్రశ్నించారు.

## సింగీతం శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు

# తీరని లోటు



**హైదరాబాద్, అక్టోబర్ 4:**
ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన సీఎం.. భారతీయ సినీ రంగానికి సింగీతం శ్రీనివాసరావు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తనదైన శైలిలో ఎన్నో విలక్షణ చిత్రాలను తెరకెక్కించి సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సింగీతం శ్రీనివాసరావు సేవలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ఆయన మరణం భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటని అన్నారు. సింగీతం శ్రీనివాసరావు మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు ఈ విషాద సమ యంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. సింగీతం శ్రీనివాసరావు సినీ రంగానికి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సీఎం పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.

# మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి కామన్ పాస్..
# భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరణ

**హైదరాబాద్, అక్టోబర్ 2:** భాగ్యనగరంలో మెట్రో, ఆర్టీసీ సేవలకు కామన్ పాస్ అందుబాటులోకి వచ్చింది. (శుక్రవారం) ప్రజాభవన్‌లో మెట్రో – ఆర్టీసీ కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, వివేక్, అజారుద్దీన్ పాల్గొన్నారు. సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు డబ్బులు ఇచ్చి మరీ వన్ డే ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం కొనుగోలు చేశారు. రేపు(శనివారం) ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి ఆర్టీసీ – మెట్రో కామన్ పాస్ ద్వారా మెట్రోలో భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడు తూ.. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచలోనే తలమానికంగా ఉండేలా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. భాగ్యనగరం దేశానికి దశదిశలా మారేలా చేస్తున్నామని చెప్పారు. మోస్ట్ లివబుల్‌సిటీగా హైదరాబాద్.. హైదరాబాద్ మహా నగరంలో ప్రస్తుతం రూ.52,000 కోట్ల పనులు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఫేజ్ –2 లో రూ.38,000 కోట్ల మెట్రో పనులు చేపడుతున్నామని చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్ 366 కి.మి లతో. రూ.30, 627 అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు.




21 రేడియల్ రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. మూసి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మోస్ట్ లివబుల్ సిటీగా హైదారాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. హైదారాబాద్‌లో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే తిప్పాలని చూస్తున్నామని, ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

## అమెరికా కావాలనే ఒంటరి శక్తిగా మారింది




**అమెరికా:** ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో వేగంగా మారుతున్న సమీకరణాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా మారుతున్న తీరు, చైనా ఎదుగుదలే అంతర్జాతీయ స్థితిగతులను ప్రభావితం చేస్తున్న రెండు ప్రధాన అంశాలు అని స్పష్టం చేశారు. ఈ మేరకు మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్‌లో విదేశాంగ మంత్రి విశ్లేషించారు. ప్రస్తుత అంతర్జాతీయ వ్యవస్థలో స్పష్టంగా కనిపిస్తున్న మొదటి మార్పు అమెరికా తన స్థానాన్ని, వ్యూహాన్ని మార్చుకోవడమే. ఆ దేశం ఇటీవల తీసుకుంటున్న నిర్ణయాల వల్ల అది స్వచ్ఛందంగా, కావాలనే ఒక ఒంటరి శక్తిగా మారుతోందని వ్యాఖ్యానించారు.

## వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్

# సర్కార్ విఫలం



**సిద్దిపేట జిల్లా, అక్టోబరు 4 :**
కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు. మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్న సాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు ఎత్తితే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి కపోవడంతో నీరందడం లేదని చెప్పుకొచ్చారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

## పెద్దపాపయ్యపల్లి వద్ద ఓమ్ని వ్యాన్ బోల్తా
### 9 మందికి గాయాలు



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**కరీంనగర్--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-563)పై పెను ప్రమాదం తప్పింది. హుజురాబాద్ పట్టణ పరిధిలోని పెద్దపాపయ్యపల్లి శివారులో ఆదివారం ఉదయం ఓమ్ని వ్యాన్ అదుపుతప్పి వ్యవసాయ పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 9 మంది గాయపడగా, వారిలో ఐదు గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.హనుమకొండ కొత్తూరు జెండా ప్రాంతానికి చెందిన కూలీలు పనుల నిమిత్తం వ్యాన్‌లో కరీంనగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పెద్దపాపయ్యపల్లి శివారులో వ్యాన్ వెనుక టైరు పేలిపోవడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి పొలాల్లోకి దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యమకారుల హామీలు
### వెంటనే నెరవేర్చాలి



**హైదరాబాద్,జోర్దార్ ప్రతినిధి:**తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ హుజురాబాద్ నియోజకవర్గ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు అవునూరి సమయ్య కోరారు. హామీల అమలుకు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 18వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉద్యమకారులు గంగాధర్, భాస్కర్ గౌడ్, సంజీవరెడ్డి, సత్యానారాయణ, బసవరాజు, బి. పరమేశ్వర్ దీక్షలో పాల్గొన్నారు. పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, అనంతుల సంతోష్, డోలి సుధీర్, భాస్కర్, నర్సింహా నగేష్ తదితరులు ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.

## మల్లమ్మకుంట రైతులకు శుభవార్త



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:**అలంపూర్ నియోజక వర్గంలోని తుమ్మిళ్ళ లిఫ్ట్ కింద నిర్మించబోయే మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి అయ్యి భూ నిర్వాసితులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం విషయం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్. ఏ సంపత్ కుమార్ సుదీర్ఘ చర్చ చేయడం జరిగింది.ఇంతకు ముందే ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు (16,50,000/-) పదహారు లక్షల యాభై వేలు రూపాయలు కాకుండా ఆ నష్ట పరిహారాన్ని మరింత పెంచడానికి ముఖ్యమంత్రి ని సంపత్ కుమార్ కోరడం జరిగింది.

సంపత్ కుమార్ విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భూమిని కోల్పోయే రైతులకు ఇబ్బంది లేకుండా తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు.

ఈ చారిత్రాత్మక నిర్ణయంలో సంపత్ కుమార్ కీలకంగా వ్యవహరించి అలంపూర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం కొరకు చూపుతున్న శ్రద్ధను సీఎం ప్రశంసించారు.

ఈ సమావేశంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు.

## లద్నాపూర్‌లో సింగరేణి దౌర్జన్యం?

- గ్రామానికి కేటాయించిన స్థలాల్లో కంచె పనులు..
- ఇళ్ల కాంపౌండ్ గోడలు కూల్చివేతపై ఆగ్రహం



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**లద్నాపూర్ గ్రామంలో సింగరేణి అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ అవసరాలకు కేటాయించిన స్థలాలను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయం, పిల్లల క్రీడా ప్రాంగణం, ఉపాధి కోసం ఏర్పాటు చేసిన నర్సరీ ఉన్న ప్రాంతంలో సింగరేణి అధికారులు హద్దులు ఏర్పాటు చేసి ఫినిషింగ్ కంచె నిర్మాణానికి చర్యలు చేపట్టడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఆ ప్రాంతంలోని కొన్ని ఇళ్ల కాంపౌండ్ గోడలను సింగరేణి డోజర్‌తో కూల్చివేశారని స్థానికులు ఆరోపించారు.ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఈ పనులు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి భూ నిర్వాసితుల ప్రజానాయకుడు బర్ల శ్రీనివాస్, లద్నాపూర్ మొదటి వార్డు సభ్యురాలు చిప్ప లావణ్య సతీష్‌తో పాటు వార్డు ప్రజలు, గ్రామస్తులు, భూ నిర్వాసితులు సింగరేణి అధికారుల పనులను అడ్డుకున్నారు.

**గ్రామ అవసరాల స్థలాలను ఎలా స్వాధీనం చేసుకుంటారు?**

గ్రామానికి కేటాయించిన స్థలాల్లో పోచమ్మ తల్లి ఆలయం, క్రీడా ప్రాంగణం, నర్సరీ ఉన్నాయని, ఇవి గ్రామ ప్రజల అవసరాలకు సంబంధించినవని వారు పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే గ్రామానికి చెందిన వందలాది ఎకరాల భూములు, ఇళ్లు తీసుకోవడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పనులు కొనసాగిస్తే అడ్డుకుంటాం**

గ్రామ అవసరాల కోసం గతంలో అధికారులు కేటాయించిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సింగరేణి అధికారులు ప్రయత్నిస్తే సహించేది లేదని గ్రామస్తులు హెచ్చరించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కంచె పనులు చేపడితే గ్రామస్తులంతా ఏకమై అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

**హక్కుల కోసం ఎంత దూరమైనా పోరాటం**

లద్నాపూర్ గ్రామానికి సంబంధించిన భూములు, ప్రజా అవసరాల స్థలాల పరిరక్షణ కోసం అవసరమైతే ధర్నాలు, ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు తెలిపారు. తమ హక్కుల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. గ్రామ ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సింగరేణి అధికారులు కంచె పనులను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.

## రెడ్‌క్రాస్ జిల్లా ఎన్నికలకు తరలివెళ్లిన
### హుజురాబాద్ పంచాయతీ కార్యదర్శులు



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:**హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు ఆదివారం కరీంనగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికల పోలింగ్‌లో పాల్గొన్నారు. జిల్లాలోని 15 డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆపదలో ఉన్నవారికి సేవలందించే రెడ్‌క్రాస్ సొసైటీలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికలు ఎమ్మెల్సీ ఎన్నికలను తలపించేలా పోటాపోటీగా సాగాయని పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:** గ్రామపంచా యతీ కార్మికుల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ మండల సీఐటీయూ కార్యాలయంలో రాచర్ల మల్లేశం అధ్యక్షతన కరీంనగర్ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ 2019 నుంచి పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచలేదని, నెలకు రూ.9,500తో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరీల వారీగా పనులు అప్పగించాలని, అధికారులు, సర్పంచుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. అక్టోబర్ 9న రాష్ట్ర సదస్సు, 26న వేలాది మంది కార్మికులతో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి ఎండిగా రవీందర్‌రావు, కమిటీ సభ్యులు ఎలుకపల్లి సారయ్య, రామానుజన్, కాడే శేఖర్, వద్లూరి లక్ష్మీనారాయణ, ఆకునూరి సుధాకర్, సమ్మయ్య, మొలుగూరి ప్రేమ్ కుమార్, రుద్రారపు నాంపల్లి, రామగిరి మల్లయ్య, కొండనపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో మోసాలకు పాల్పడితే
### కఠిన చర్యలు



- నర్సంపేటలో 15 మంది వ్యాపారులపై కేసులు
- లీగల్ మెట్రోలజీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**(నర్సంపేట జోర్దార్ ప్రతినిధి)**తూనికలు, కొలతల్లో అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా లీగల్ మెట్రోలజీ అధికారి కె. మనోహర్ హెచ్చరించారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని చేపలు, చికెన్, మాంసం, పండ్ల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

తూకపు యంత్రాలు, ఇతర కొలతల పరికరాలకు నిర్ణీత గడువులో ధ్రువీకరణ చేయించుకోకుండా, శాఖ అధికారిక ముద్రలు లేకుండా వినియోగిస్తున్న 15 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు.

వ్యాపారులందరూ తమ తూనికలు, కొలతల పరికరాలను సకాలంలో తనిఖీ చేయించి అధికారిక ధ్రువీకరణ ముద్రలు వేయించుకోవాలని సూచించారు.

వినియోగదారులకు సరైన తూకంతో సరుకులు అందించాల్సిందేనని స్పష్టం చేశారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే తూనికలు, కొలతల చట్టం ప్రకారం కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు.

వినియోగదారులు కూడా వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తూకాలను పరిశీలించి, అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని మనోహర్ సూచించారు.

## చేయూత పెన్షన్ లబ్ధిదారుల
### పునఃపరిశీలన



**జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:**వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వం ఆదేశాల మేరకు పునఃపరిశీలించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ పునఃపరిశీలన కార్యక్రమం అక్టోబర్ 5 నుంచి ఇంటింటికీ వెళ్లి నిర్వహించనున్నారు. మొదటి రోజు 5,6వ వార్డుల్లో పరిశీలన ప్రారంభమవుతుంది.చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు పరిశీలన సమయంలో తప్పనిసరిగా ఇంటి వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు. లబ్ధిదారులు ఆధార్ కార్డు, చేయూత పెన్షన్ గుర్తింపు వివరాలు లేదా పెన్షన్ నంబర్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా పాస్‌బుక్, మొబైల్ నంబర్ తదితర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు పునఃపరిశీలనలో పాల్గొని అధికారులకు పూర్తి వివరాలు అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ధర్మ కోరారు.

## ప్రజావాణికి సన్నద్ధం..
### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)**జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల అధికారులు ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఆదిలాబాద్ జైల్లో ఖైదీలకు ప్రత్యేక సౌకర్యాలపై ఆరోపణలు




**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ఆదిలాబాద్ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీలకు నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. జైనాథ్ మండలం రాంపూర్ భూ వివాదం కేసులో అరెస్టయిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు మహేష్ ఖేతన్, మామ్లా సేట్ అలియాస్ మహమ్మద్ ఇబ్రహీం అగ్బానీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించారనే విమర్శలు ఉన్నాయి. మహేష్ ఖేతన్‌కు 'ఫిట్ ఫర్ రిమాండ్'గా వైద్య నివేదిక ఇచ్చినప్పటికీ గుండెనొప్పి కారణంగా ఆస్పత్రికి తరలించారనే ఫిర్యాదులు ఉన్నతాధికారులకు చేరినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై డిప్యూటీ జైలర్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. జైలులో ఇతర రిమాండ్ ఖైదీలకు కూడా డబ్బులు తీసుకుని ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# ఆర్డీఎస్ కాలువలకు మరమ్మతులు చేపట్టాలి



- **పూడిక తొలగించి చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలని రైతుల డిమాండ్**

**(జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి)**వడ్డేపల్లి మండల పరిధిలోని ఆర్డీఎస్ కాలువలు అధ్వానంగా మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు పలుచోట్ల కాలువలు దెబ్బతిని సాగునీరు సక్రమంగా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్డీఎస్ ఎడమ కాలువ ద్వారా మహబూబ్‌నగర్ ప్రాంతంలోని ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉన్నప్పటికీ నీటి కొరత, కాలువల నిర్వహణ లోపాలు రైతులకు ఇబ్బందులు కలిగి స్తున్నాయి.
కాలువల్లో పూడిక తొలగించి, గండ్లను పూడ్చి, అవసరమైన మరమ్మతులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# విదేశీ విద్యా పథకం నిధుల కోసం మూడేళ్లుగా ఎదురుచూపులు

- **2023లో సాంక్షన్ లెటర్లు పొందిన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందని నిధులు -- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు**

**హైదరాబాద్,జోర్దార్ ప్రతినిధి:**బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అమలు చేస్తున్న విదేశీ విద్యా పథకం కింద 2023 సంవత్సరంలో సాంక్షన్ లెటర్లు అందుకుని ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లిన పలువురు బ్రాహ్మణ విద్యార్థులు గత మూడేళ్లుగా నిధుల కోసం ఎదురుచూస్తున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విదేశీ విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందుతుందనే నమ్మకంతో తమ పిల్లలను విదేశాలకు పంపిన తల్లిదండ్రులు ఇప్పటికే భారీగా ఖర్చు చేశారని, అప్పులు చేసి, ఆర్థిక వనరులు సమకూర్చి విద్యాభ్యాసాన్ని కొనసాగించారని తెలిపారు. అయితే సాంక్షన్ లెటర్లు పొందినప్పటికీ పథకం కింద రావాల్సిన నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడంతో కుటుంబాలపై ఆర్థిక భారం మరింత పెరిగిందని పేర్కొన్నారు. మరోవైపు విదేశాల్లో నెలకొన్న పరిస్థితులు, ఉద్యోగ అవకాశాల కొరత తదితర కారణాలతో చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు లభించకపోవడంతో వారు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు తెలిపారు. విదేశాల్లో జీవన వ్యయం అధికంగా ఉండటంతో విద్యార్థుల రోజువారీ ఖర్చులు, వసతి, ఇతర అవసరాల కోసం తల్లిదండ్రులే డబ్బులు పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికే అప్పులు చేసి పిల్లలను విదేశాలకు పంపిన తమపై ఈ అదనపు భారం తీవ్ర ప్రభావం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ విద్యకు సంబంధించి సుమారు రూ.31 కోట్ల నిధులు విడుదలయ్యాయని, విదేశీ విద్యా పథకం కింద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ప్రచారం జరగడంతో పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆశించారు. అయితే సెప్టెంబర్ నెల కూడా పూర్తయినప్పటికీ ఇప్పటివరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నుంచి నిధుల విడుదలకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన సమాచారం అందకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నామని వారు చెబుతున్నారు. మూడేళ్లుగా నిధుల కోసం ఎదురుచూస్తున్న తమకు ఇకనైనా స్పష్టమైన సమాచారం అందించాలని, ఎవరి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి, ఎవరి నిధులు మంజూరయ్యాయి, ఇంకా ఎంత మొత్తం విడుదల చేయాల్సి ఉంది, నిధులు ఎప్పుడు అందజేస్తారు అనే అంశాలను అధికారికంగా వెల్లడించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. నిధులు విడుదలయ్యాయని చెబుతున్న నేపథ్యంలో సాంక్షన్ లెటర్లు పొందిన అర్హులైన విద్యార్థులకు నిధులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయో కూడా అధికారులు స్పష్టం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితులు, వారి భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను మరింత కాలయాపన చేయకుండా పరిష్కరించి, సాంక్షన్ లెటర్లు పొందిన అర్హులైన విద్యార్థులకు పథకం కింద రావాల్సిన నిధులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందిస్తున్న విదేశీ విద్యా పథకం ఉద్దేశ్యం నెరవేరాలంటే మంజూరైన నిధులు సకాలంలో అందడం అత్యంత అవసరమని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.
మూడు సంవత్సరాలుగా నిధుల కోసం ఎదురుచూస్తూ ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, వారి కుటుంబాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్ నిధులను విడుదల చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బోధన ఒక వృత్తి కాదు, జీవన విధానం




అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రత గలది.ఈ వృత్తి లో వున్న గౌరవం, అంకిత భావం మరే వృత్తి లో లేదు.సమాజానికి స్ఫూర్తి మార్గ దర్శి ఉపాధ్యాయుడే.
బోధన ఒక వృత్తి కాదని, జీవన ధర్మం లేదా ఒక జీవన విధానమని మన ప్రధాని నరేంద్ర మోడీజీ చాలా సందర్భాల్లో అంటుంటారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా అర్థం చేసుకొని కొత్త తరాన్ని సిద్ధం చేయడం, మార్గనిర్దేశం చేయడం ఉపాధ్యాయులదే. దేశానికి సంబంధించిన విషయాలపై, సమస్యలపై విమర్శనాత్మకంగా ఆలోచించేలా విద్యార్థులను ప్రోత్సహించేది ఉపాధ్యాయులే అందుకే సమాజంలో ఉపాధ్యాయ వర్గానికి అధిక గౌరవం ఉంటుంది. ఉపాధ్యాయుల సంకల్పం చిత్తశుద్ధి సమాజానికి పునాది. జ్ఞానం మరియు జ్ఞానం యొక్క నిజమైన చిహ్నం, ఉపాధ్యాయులు అయినందునే విద్యార్థులను వారి భవిష్యత్తు కోసం పోషించు కుంటారు, సిద్ధం చేస్తారు. అజ్ఞానం వల్ల చీకటి పడిన ప్రపంచానికి జ్ఞానమనే కాంతికి మూలం. విద్యార్థుల జీవితాల్లో మరియు సమాజ నిర్మాణంలో ఇంత కీలకమైన పాత్ర పోషిస్తారు కాబట్టే సంవత్సరానికి ఒక్కసారైనా కృతజ్ఞతలు చెప్పడం కర్తవ్యం.
అందుకే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచానికి తెలిసేవిధంగా అక్టోబర్ 5వ తేదీన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నారు.అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం 1994 సంవత్సరం నుండి ప్రారంభించబడింది. ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగమైన విద్య, శాస్త్రీయ, మరియు సాంస్కృతిక సంస్థ ,(యునెస్కో) 1966 లో ఉపాధ్యాయ దినోత్సవం గురించి సిఫార్సు చేసింది. ఉపాధ్యాయుల గురించి ప్రపంచంలో మంచి అవగాహన కల్పించుటకు, విద్యార్థులు సమాజాభివృద్ధిలో వారి పాత్ర తెలియజేయుటకు ప్రతి సంవత్సరం వేరు వేరు ఇతివృత్తాల పై దృష్టి పెడుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.
ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రపంచ విద్యా వేత్తలను అభినందించడం, అంచనా వేయడం మరియు మెరుగుపరచడం పై దృష్టి సారిస్తుంది.
యునెస్కో సిఫార్సుల ప్రకారం హక్కులు మరియు బాధ్యతలు తదుపరి ఉపాధ్యాయుల నియామకం, ఉపాధి, బోధనాభ్యసన పరిస్థితుల ప్రమాణాలకు సంబంధించి నిర్దేశించడం జరుగుతుంది. ప్రపంచ బోధకులను గుర్తించడం, మూల్యాంకనం చేయడం, మెరుగుపరచడం,కేంద్రీకరించడం మరియు అధ్యాపకులలో గుర్తించబడిన సమస్యలను, బోధన అభ్యసన ప్రక్రియ ను పరిగణలోకి తీసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.
అందుకే 19వ శతాబ్దంలో వివిధ దేశాల్లో వివిధ తేదీల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటారు.
ఉదాహరణకు భారతదేశంలో మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారు. గురుపౌర్ణమి రోజున కూడా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారు.ఆస్ట్రేలియాలో అక్టోబర్ చివరి శుక్రవారం.అర్జెంటీనాలో సెప్టెంబర్ 11 న జరుపుకుంటారు.
అల్బేనియా లో మార్చి 7న,
అల్జీరియాలో ఫిబ్రవరి 28 న
అర్జెంటీనాలో సెప్టెంబర్ 11 న
భూటాన్ లో మే 2వ తేదీన.
బ్రెజిల్ లో అక్టోబర్ 15 న
ఇలా ప్రపంచంలోని వివిధ దేశాలు ఆయా దేశాల ప్రత్యేకతలను బట్టి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంతున్నారు.
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ వేడుకలు ఏదో ఒక ఇతివృత్తంగా జరుపుతారు. ఉదాహరణకు 1996 లో స్వేచ్ఛ లో బోధన యొక్క గుర్తు, 1996 లో ఉన్నత విద్యా బోధన, సిబ్బంది స్థితి.
2018లో విద్యా హక్కు-యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ , ఈ అంశం ద్వారా శిక్షణ పొందిన మరియు అర్హత గల ఉపాధ్యాయులు లేకుండా విద్యపై హక్కులను సాధించలేము అని చెప్పింది.
2019 సంవత్సరంలో ఎంగేజ్మెంట్ టీచర్స్ అనే థీమ్ తో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.2025 లో సహకార వృత్తిగా భోదనను పునర్నిమియించడం థీమ్ గా జరుపుకుంటారు కరోనా సందర్భంగా 2020లో ప్రపంచవ్యాప్తంగా విద్యారంగం సంక్షోభానికి దారితీసింది... విద్య యొక్క భవిష్యత్తు మరియు బోధన వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది. ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటూనే ప్రపంచవ్యాప్తంగా విద్యావంతులు సమాజాన్ని గౌరవించడానికి బోధకులను ప్రోత్సహించడానికి మరియు భవిష్యత్తు యుగాల అవసరాలు తీర్చేవిధంగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రజలు సహకారం అందించి నప్పుడే విద్యా రంగానికి పూర్వవైభవం వస్తుందని చెప్పవచ్చును..ఆ దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో విధ్యా రంగానికి అదిక నిధులు కేటాయించడం చేయాలి.ఉపాధ్యాయుల యొక్క గౌరవం ని మరింతగా పెంచాలి.వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరగాలి. సమాజానికి మార్గదర్శి ఉపాధ్యాయుడే అనే విశయం అక్షర సత్యం.

**(అక్టోబర్ 5, ప్రపంచం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా)**

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.....**
**9848445134**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం**
**రాష్ట్ర అధ్యక్షుడు**

# గ్లోబలైజేషన్,డిజిటలైషన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉపాధ్యాయుల పాత్ర

- **అక్టోబర్ 5,2026 నాడు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్బంగా**

ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు 1966 అక్టోబర్ 5 నాడు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని యునెస్కో ప్రకటించింది.1994 అక్టోబర్ 5 నుండి అనేక దేశాల్లో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
ప్రపంచంలోని గ్లోబలైజేషన్ డిజిటలైజేషన్, కంప్యూటర్ యుగం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగం లోనూ అన్ని దేశాల్లో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం, మర్యాద లు ఉన్నాయి
ప్రపంచంలోని అన్ని దేశాల్లో అన్ని వృత్తుల కన్నా ఆదర్శనీయమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఉపాధ్యాయులుగా జీతం జీవితం గురించి కాకుండా అన్ని రకాల వృత్తులను తయారు చేసే నైపుణ్యం గల వృత్తి. ఉపాధ్యాయులను గౌరవించడం తరతరాలుగా ఉంది. విదేశాల్లో కోర్టు లలో మఖ్య గుణఅందరిని నిలబెట్టి సాక్ష్యం తీసుకుంటారు. కానీ ఉపాధ్యాయులను గౌరవించి వారికి చైర్ వేసి కూర్చోబెడతారు. విదేశాల్లో అందరి కంటే ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉంటాయి. ఇటీవల మన దేశం లో కొంత మంది ఉపాధ్యాయులపై దాడులు, దౌర్జన్యాలు చేయడం ఆందోళన కరమైన విషయం.

**ఉత్తమ టీచర్స్ ఎంపికలో ఉత్త టీచర్స్ ను చేయకండి :-**
మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలో ఉత్త టీచర్స్ లను ఎంపిక చేసి ఉపాధ్యాయ వృత్తి కి కళంకం తీసుకొని రావొద్దు. ఎప్పుడు పాఠశాలలకు వెళ్ళని వాళ్ళకు, ఉపాధ్యాయ సంఘాలలో తిరిగేవారిని, అధికారుల చుట్టు తిరిగే వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి నిజంగా పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తున్న వారిని, వినూత్న పద్ధతులలో బోధిస్తూ విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేవారిని ఎంపిక చేయాలి. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పకుండా అధికారులే నిజమైన ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేస్తే ఎంతో బాగుంటుంది. 35,38 సంవత్సరాలు ఉపాధ్యాయులుగా చేసి ఎంతోమందిని పదవ తరగతి లో ఉత్తీర్ణులను చేసి 2025 -2026 విద్యా సంవత్సరం లో పదవీ విరమణ చేసే వారిని గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాలి. ఉపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరినప్పటి నుండి పదవీ విరమణ వరకు మండల, జిల్లా స్థాయి లలో గుర్తింపు లభించకుండా కేవలం ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెప్పేవారిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కింద ఎంపిక చేయకుండా అధికారులు జాగ్రత్త తీసుకోవాలి.
2026తెలంగాణ రాష్ట్రం లోని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యారు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమం లో అప్పటి ముఖ్య మంత్రులు పాల్గొని రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించే సంప్రదాయం ఉండేది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్దించిన తర్వాత తెలంగాణ రాష్ట్రం లో ప్రతిసారి సెప్టెంబర్ 5 నాడు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమానికి అప్పటి ముఖ్య మంత్రి రాకుండా ఉపాధ్యాయులను, ఉపాధ్యాయ సంఘాల నాయకులను నిరాష, నిస్పృహలకు గురి చేసేవారు. 2025 -2026 విద్యా సంవత్సరం లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొనడం పట్ల ఉపాధ్యాయులందరూ ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు .ప్రతి సంవత్సరం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమం ఈ సంవత్సరం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నియోజకవర్గం కోడంగల్ లో జరిగింది.ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల ఘనత గురించి ప్రసంగించారు. ఉపాధ్యాయుల మన్ననలు పొందారు.

**ఉపాధ్యాయ సమస్య లకు మోక్షం:-**
సెప్టెంబర్ 5 నాడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సన్మానించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఉపాధ్యాయుల అంకిత భావాన్ని కొనియాడారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పరిష్కారం చేస్తారనే ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. ఉపాధ్యాయుల ముఖ్య మైన సమస్యలైన నగదు రహిత హెల్త్ కార్డు లు, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్, డైట్, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ య ( ఎస్సీఈ ఆర్టీ ), బి. ఎడ్, ఐసి ఎస్సీ లలో గత రెండు దశాబ్దాలుగా ఖాళీ లుగా ఉన్న ఉపాధ్యాయ, ఉపాన్యాస, ఆచార్య పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాలలో ఆచార్య పోస్టుల భర్తీ మొదలైన ఉపాధ్యాయ సమస్యలకు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నాడు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తో ఉపాధ్యాయులు ఎదురు చూస్తూ కోటి ఆశలను పెట్టుకున్నారు



**డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,**
**అధ్యక్షులు,**
**తెలంగాణ మహాజన రచయితల సమాఖ్య**
**రాష్ట్ర కమిటీ,సైదాబాద్, హైదరాబాద్.**
**9290826988**

# కమలాపూర్ హెడ్మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- **వారం రోజులపాటు మధ్యాహ్న భోజనం నిలిపివేశారని ఆరోపణ**
- **ఉపాధ్యాయుడిని బెదిరించి, వేధించారని ఫిర్యాదు.. డీటీఎఫ్ డిమాండ్**

**నిజామాబాద్,జోర్దార్ ప్రతినిధి:**డిచ్‌పల్లి మండలం కమలాపూర్ జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే తక్షణమే సస్పెండ్ చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నిజామాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.
గత నెల 15 నుంచి 22వ తేదీ వరకు వారం రోజులపాటు పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించలేదని డీటీఎఫ్ నాయకులు ఆరోపించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన అంశంపై అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు జి. చంద్రశేఖర్ ప్రశ్నించగా, ప్రధానోపాధ్యాయుడు తనను బెదిరించడంతో పాటు వేధింపులకు గురిచేశారని పేర్కొన్నారు. భోజనం పెట్టించకుండా పెట్టించినట్లు బిల్లులు ఎలా చేస్తారని ప్రశ్నించినందుకు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని చంద్రశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.
అలాగే, ప్రధానోపాధ్యాయుడి అనుమతితో రెండు రోజులు సెలవులో ఉన్నప్పటికీ, సెలవు తాను మంజూరు చేయలేదంటూ మెమో జారీ చేసి వేధించారని ఆరోపించారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించడంతో గత నెల 30న డీఈఓకు ఫిర్యాదు చేసినట్లు డీటీఎఫ్ వెల్లడించింది.

**ఓపెన్ స్కూల్ విద్యార్థులపైనా ఆరోపణలు**
గత విద్యా సంవత్సరంలో ఓపెన్ స్కూల్ టీఓఎస్ఎస్‌లో సుమారు 60 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందినప్పటికీ, వారికి స్టడీ మెటీరియల్ అందించలేదని, పరీక్షల సమయంలో సమాచారం ఇవ్వడంతో పాటు పరీక్ష ఫీజు చెల్లింపులోనూ నిర్లక్ష్యం జరిగిందని డీటీఎఫ్ ఆరోపించింది. దీంతో విద్యార్థులకు అన్యాయం జరిగిందని పేర్కొంది.
పాఠశాలలో చోటుచేసుకున్నట్లు చెబుతున్న అన్ని అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. బాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ఒమాజీ డిమాండ్ చేశారు.
బాధ్యతారాహిత్యం, అక్రమాలు రుజువైతే సంబంధిత ప్రధానోపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# గౌరవ వేతనం పేరుతో శ్రమదోపిడీ!

- 15 ఏళ్లుగా సేవలందిస్తున్నా సామాజిక భద్రత కరవు
- సమాన పనికి సమాన వేతనం ఎక్కడ?
- ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, భవిష్య నిధి, బీమా సౌకర్యాల కోసం డిమాండ్
- ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకు దిగుతామని ఉద్యోగ సంఘాల హెచ్చరిక

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)తెలంగాణ విద్యా శాఖలో కీలక సేవలు అందిస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. దశాబ్దకాలానికి పైగా నిరంతరంగా, పూర్తిస్థాయి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 'గౌరవ వేతనం' పేరుతో చెల్లింపులు చేస్తూ, వారికి దక్కాల్సిన సామాజిక భద్రతా ప్రయోజనాలను కల్పించకపోవడం శ్రమ దోపిడీకి నిదర్శనమని మండిపడుతున్నాయి.

**వేలాది మంది కీలక సేవల్లో..**

సమగ్ర శిక్ష పరిధిలో పాఠశాలల పర్యవేక్షణ, విద్యా ప్రమాణాల పెంపు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, పట్టణ వసతి పాఠశాలలు, భవిత కేంద్రాలు, పాఠశాల సముదాయాలు, మండల విద్యా వనరుల కేంద్రాల్లో వేలాది మంది కాంట్రాక్టు ఉద్యోగులు పని చేస్తున్నారు.

సముదాయ వనరుల వ్యక్తులు, సమగ్ర విద్యా వనరుల వ్యక్తులు, సమాచార నిర్వహణ సమన్వయకర్తలు, కంప్యూటర్ నిర్వాహకులు, సహాయక సిబ్బంది, బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు విద్యాశాఖకు సంబంధించిన అనేక కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అయినప్పటికీ వారి సేవలకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడం లేదని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**ఆరేళ్లుగా వేతనాల పెంపు లేదు**

నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగినా తమ వేతనాలు మాత్రం సంవత్సరాలుగా పెరగలేదని ఉద్యోగులు చెబుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి, కరవు భత్యం వంటి ప్రయోజనాలు లభిస్తున్నప్పటికీ, కాంట్రాక్టు ఉద్యోగులకు మాత్రం వాటి ప్రయోజనం అందడం లేదని ప్రశ్నిస్తున్నారు.

"ప్రభుత్వ ఉద్యోగులకు ధరల పెరుగుదల ప్రభావం ఉంటే.. కాంట్రాక్టు ఉద్యోగులకు ఉండదా? కుటుంబాలను పోషించుకోవడానికి సరిపోని వేతనాలతో ఎలా జీవించాలి?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

వేతనాలు పెరగకపోవడం, కుటుంబ ఖర్చులు పెరగడం, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు తదితర కారణాలతో అనేక కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి.

**ఉద్యోగ భద్రత ఏదీ?**

ఏళ్ల తరబడి సేవలందిస్తున్నప్పటికీ తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఉద్యోగం ఉంటుందో.. ఎప్పుడు తొలగిస్తారో తెలియని అనిశ్చితి కొనసాగుతోందని పేర్కొంటున్నారు.

విధి నిర్వహణలో ఉద్యోగి మృతి చెందితే ఆ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించే వ్యవస్థ లేకపోవడం కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు.

**సామాజిక భద్రతకు దూరం**

ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సాధారణ విధులను నిర్వర్తిస్తున్నప్పటికీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులకు భవిష్య నిధి, ఉద్యోగుల బీమా, వైద్య బీమా వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు అందడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

మహిళా ఉద్యోగులకు చట్టబద్ధంగా లభించాల్సిన ప్రసూతి ప్రయోజనాలు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు తదితర అంశాల్లోనూ అన్యాయం జరుగుతోందని పేర్కొంటున్నారు.

**'గౌరవ వేతనం' పేరుతో హక్కులు హరించడం ఎంతవరకు న్యాయం?**

ఉద్యోగ సంఘాల వాదన ప్రకారం.. గౌరవ వేతనం అనేది ప్రత్యేకంగా లేదా అప్పుడప్పుడు నిర్వహించే పనులకు చెల్లించే ప్రతిఫలంగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక నిబంధనలు, తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక నిబంధనల్లోని సంబంధిత నిబంధనలను వారు ప్రస్తావిస్తున్నారు.

అయితే సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు గత 15 ఏళ్లుగా నిరంతరంగా, క్రమబద్ధంగా, పూర్తిస్థాయి విధులు నిర్వహిస్తున్నారని చెబుతున్నారు.

"రోజువారీగా ప్రభుత్వ విద్యా వ్యవస్థలో భాగంగా పనిచేస్తున్న ఉద్యోగులను కేవలం గౌరవ వేతనం తీసుకునే వారిగా చూపించి భవిష్య నిధి, బీమా, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను నిరాకరించడం ఉద్యోగుల హక్కులను హరించడమే" అని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

**హామీలు అమలు చేయాలి**

ఎన్నికల సమయంలో కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

మాటల్లో హామీలు కాకుండా.. విధానపరమైన నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరుతున్నారు.

**ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె**

సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో తక్షణ ఉద్యోగ క్రమబద్ధీకరణ, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం, కరవు భత్యం, మధ్యంతర భృతి, ఇతర అలవెన్సులు, భవిష్య నిధి, ఉద్యోగుల బీమా, వైద్య బీమా, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు చట్టబద్ధ ప్రసూతి ప్రయోజనాలు, విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం ఉన్నాయి.

ఈ డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, అవసరమైతే సమ్మెకు దిగుతామని సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.

"గౌరవ వేతనం కాదు.. గౌరవప్రదమైన జీవితం కావాలి. హామీలు కాదు.. హక్కుల అమలు కావాలి" అని సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఒకరికి బదులు మరొకరు పాఠాలు?

- నాలుగు నెలలుగా ప్రైవేట్ వ్యక్తితో బోధన జరుగుతోందన్న ఆరోపణలు
- అధ్యాపకుడి పరీక్షా సిద్ధతకు కళాశాల బోధనకు సంబంధం ఏమిటి?
- నిబంధనల ప్రకారం అనుమతి ఉందా? ఉన్నతాధికారులకు తెలుసా?

హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి:ఆలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధన వ్యవహారంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2025లో నియమితులైన మ్యాథమెటిక్స్ జూనియర్ లెక్చరర్ ఒకరు డిప్యూటీ డీఈఓ స్థాయి పోస్టుకు సంబంధించిన పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఆయన స్థానంలో ఓ ప్రైవేట్ వ్యక్తితో తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారం గత నాలుగు నెలలుగా కొనసాగుతున్నట్లు సమాచారం.

ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన బాధ్యత అధికారికంగా నియమితులైన అధ్యాపకుడిపై ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ఆయన స్థానంలో ప్రైవేట్ వ్యక్తితో తరగతులు నిర్వహించేందుకు ఏదైనా అధికారిక అనుమతి ఉందా? ఉంటే ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రిన్సిపాల్‌కు తెలుసా?**

ఈ తరగతుల నిర్వహణకు కళాశాల ప్రిన్సిపాల్ అనుమతి ఇచ్చారా? ఇచ్చి ఉంటే దానికి సంబంధించిన ఉత్తర్వులు లేదా అధికారిక ప్రక్రియ ఏమిటన్నది స్పష్టత రావాల్సి ఉంది. సంబంధిత ఉన్నతాధికారులకు ఈ విషయం ముందుగానే తెలుసా? లేక వారికి సమాచారం లేకుండానే ఈ వ్యవహారం కొనసాగిందా? అన్నదీ తేలాల్సి ఉంది.

**పక్కనే డీఐఈఓ కార్యాలయం ఉన్నా...**

కళాశాలకు సమీపంలోనే డీఐఈఓ కార్యాలయం ఉన్నప్పటికీ, ఇలాంటి వ్యవహారం నెలల తరబడి కొనసాగుతున్నట్లు సమాచారం రావడం పర్యవేక్షణ వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో బోధన, హాజరు, విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై అధికారులు ఎలాంటి పర్యవేక్షణ నిర్వహిస్తున్నారన్నది చర్చనీయాంశంగా మారింది.

**విచారణతో వాస్తవాలు తేలాలి**

ఇది కేవలం ఓ అధ్యాపకుడి వ్యక్తిగత వ్యవహారంగా కాకుండా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల విద్యా హక్కులు, బోధనా బాధ్యతలు, ప్రభుత్వ నిబంధనల అమలుకు సంబంధించిన అంశంగా చూడాల్సిన అవసరం ఉంది. కాబట్టి సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, ప్రైవేట్ వ్యక్తితో తరగతులు నిర్వహించారనే ఆరోపణల్లో వాస్తవం ఎంత? అందుకు అధికారిక అనుమతి ఉందా? ఉంటే ఎవరు ఇచ్చారు? అనే అంశాలను స్పష్టం చేయాలని విద్యార్థులు, అధ్యాపక వర్గాలు కోరుతున్నాయి.

- ఆరోపణలు కాదు.. వాస్తవాలు కావాలి.
- అనుమానాలు కాదు.. అధికారిక స్పష్టత కావాలి.
- ప్రభుత్వ కళాశాలలో పారదర్శకతతో కూడిన బోధనా వ్యవస్థ కావాలి.

# 15 రోజులుగా చీకట్లో కాల్నాయక్ తండా!





- ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి పది రోజులైనా పట్టించుకోని అధికారులు.. పరీక్షల వేళ విద్యార్థుల అవస్థలు

చెన్నారావుపేట జోర్దార్ ప్రతినిధి:వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కాల్నాయక్ తండాలో గత 15 రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి పది రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో విద్యుత్ లేక చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు.

కాల్నాయక్ తండాకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ సంఖ్య 8010 కాలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. సమస్యను గుర్తించి పది రోజులు గడిచినా అధికారులు స్పందించకపోవడంతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని పేర్కొన్నారు. లైన్‌మెన్‌ను సంప్రదించగా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, తమ చేతుల్లో ఏమీ లేదని చెబుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

సంబంధిత సహాయ ఇంజినీర్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫోన్ ఎత్తి మాట్లాడటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రాత్రివేళల్లో విద్యుత్ లేక ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు పిల్లల చదువులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలి**

కాల్నాయక్ తండాలో నెలకొన్న విద్యుత్ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యను ఇంకా జాప్యం చేస్తే గ్రామస్తుల ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల 'స్లాబ్ పరిమితి' జీవోను రద్దు చేయాలి?

- భూపాలపల్లి హౌసింగ్ పిడికి వినతిపత్రం అందజేసిన కుల సంఘాల జేఏసీ?
- నిబంధనల పేరుతో నిరుపేదలను ఆగం చేయవద్దని డిమాండ్?

భూపాలపల్లి:తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో స్లాబ్ విస్తీర్ణ పరిమితి జీవో 352 తెచ్చి నిరుపేద లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) జిల్లా చైర్మన్ పీక కిరణ్ ప్రశ్నించారు? శ్లాబ్ ఏరియా 750 చదరపు అడుగులు దాటితే బిల్లులు నిలిపివేస్తామని అధికారులు నోటీసులు ఇవ్వడంపై నిరుపేదలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, తక్షణమే ఈ నిబంధనలను ఎత్తివేయాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు

**ఉమ్మడి కుటుంబాలకు తీరని అన్యాయం?**

గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికంగా ఉమ్మడి కుటుంబాలే నివసిస్తున్నందున, 400 నుండి 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో స్లాబ్ పరిమాణాన్ని కుదించడం వల్ల కుటుంబ సభ్యులకు ఉండటానికి సరైన స్థలం లభించక అవస్థలు పడుతున్నారనే విషయాన్ని అధికారులు గుర్తించలేదా? ప్రభుత్వం ఇచ్చే ?5 లక్షల సహాయానికి లబ్ధిదారులు తమ పొదుపు సొమ్మును లేదా అప్పులను తోడు చేసి బాల్కనీలు, మెట్ల వైపు అదనంగా నిర్మాణాలు చేపడితే, ఇప్పుడు ఉన్నఫళంగా బిల్లులు ఆపేస్తామని అనడం లబ్ధిదారులను మోసం చేయడమేనా? అని అన్నారు.

**కాంట్రాక్టర్లు పనులు నిలిపివేసి పారిపోతున్నారా?**

ఇళ్లు ముగ్గు పోసే సమయంలో శ్లాబ్ విస్తీర్ణంపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో, సంవత్సరం క్రితం కాంట్రాక్టర్లతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం పనులు జరిగాయా?

అయితే ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన నిబంధనల వల్ల అదనపు వ్యయం అవుతుందని చెప్తూ కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపివేసి చేతులెత్తేస్తు న్నారు?

దీనివల్ల అర్ధాంతరంగా ఆగిపోయిన ఇళ్లను చూసి నిరుపేదలు తీవ్ర ఆర్థిక శోకంలో మునిగిపోతున్నారు? అని అన్నారు.

**ప్రభుత్వం తక్షణమే నిబంధనలు ఎత్తివేయాలి?**

జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ఉమ్మడి కుటుంబాల నిరుపేదల పరిస్థితులను మానవీయ కోణంలో ఆలోచించారా?

జి.ఓ. 352లోని కఠిన ఆంక్షలను సడలించాలని, లేదా తక్షణమే ఎత్తివేసేలా ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కుల సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ డిమాండ్ చేశారు నిలిపివేసిన బిల్లులను వెంటవెంటనే విడుదల చేసి, పేదల సొంతింటి కలను నెరవేర్చాలని వారు సవినయంగా పీక కిరణ్ విజ్ఞప్తి చేశారరు.

ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ రామగిరి రాజు పుల్యాల సురేష్ తది తరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి కార్యాలయం

# వాహనం కోసం గొడవలు, సేవల్లో సందేహాలు

- జరా పట్టించుకోండి సార్.. అంటున్న ప్రజలు

జోర్దార్ పెద్దపల్లి ప్రతినిధి:ప్రభుత్వ వాహనం కోసం ప్రతిరోజూ గొడవలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ప్రభుత్వ వాహనం వినియోగం విషయంలో సిబ్బంది మధ్య ప్రతిరోజూ గొడవలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "నువ్వే వాహనం తీసుకెళ్లావ్", "నువ్వే ముందే వెళ్లావ్", "నీ వల్లే ఇదంతా", "అదే మా హక్కు" అంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, బూతులు తిట్టుకునే స్థాయికి వ్యవహారం చేరిందని చెబుతున్నారు.

**లేనప్పుడు వాహనం ఎలా వాడుతున్నారు?**

అందుబాటులో లేని సమయంలో వాహనం ఎవరి అనుమతితో వాడుతున్నారు, లాగ్ బుక్ నిర్వహిస్తున్నారా, నిబంధనలు పాటిస్తున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆఫీస్ లో ఏం జరుగుతుందో స్పష్టత లేకపోవడం పర్యవేక్షణ లోపాన్ని ఎత్తిచూపుతోందని విమర్శకులు అంటున్నారు.

**సంక్షేమ పథకాల అమలుపై సందేహాలు**

వయోవృద్ధులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులకు సంబంధించిన సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కారంలో కీలకమైన ఈ కార్యాలయ పనితీరుపై ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అంతర్గత విభేదాల కారణంగా అర్హులకు సేవలు సక్రమంగా అందు తున్నాయా అనే ఆందోళన నెలకొంది.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి**

కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని వాహన వినియోగానికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని, సంబంధిత అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది.

## బాచుపల్లిలో హిట్ అండ్ రన్..

# ఆయుర్వేద థెరపిస్టు దుర్మరణం..!

బాచుపల్లిలో హిట్ అండ్ రన్ కారణంగా ఓ ఆయుర్వేద థెరపిస్ట్ దుర్మరణం చెందాడు. శనివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో కేరళకు చెందిన అనాస్ ఎం ఎస్ (23) అనే యువకుడు మృత్యువాత పడ్డాడు. స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని ఆర్ఎంసీ వాహనం ఢీ కొట్టడంతో.. ఇద్దరు కిందపడ్డారు. ఆర్ఎంసీ వాహనం వెనక టైర్లు అనాస్ తల మీదుగా వెళ్లడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

హిట్ అండ్ రన్ కేసులో దుర్మరణం చెందిన అనాస్ ఎంఎస్ నగరంలోని ఓ ఆయుర్వేద వైద్యశాలలో థెతెరపిస్టుగా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి తన మిత్రుడు అశ్విన్‌తో కలిసి అతడు సరదాగా ద్విచక్ర వాహనం(స్కూటీ)పై రైడ్‌కు బయలుదేరాడు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ మీదుగా ప్రగతి నగర్ ఓవర్సీ హోటల్ వైపు వీరు వెళుతుండగా.. ప్రగతి నగర్‌లోని మూడు కోతుల బొమ్మల చౌరస్తా వద్ద గుర్తు తెలియని ఆర్ఎంసి వాహనం ఢీకొట్టింది. దాంతో, అదుపుతప్పి వీరి స్కూటీ కింద పడిపోయింది.




రోడ్డుపై పడిపోయిన అనాస్ తలపై నుంచి ఆర్ఎంసి వాహనం వెనుక టైర్లు దూసుకెళ్లడంతో అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అయినప్పటికీ డ్రైవర్ వాహనం ఆపలేదు. అశ్విన్ ఫిర్యాదు మేరకు పోలీసులు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేశారు

# మొగుళ్లపల్లిలో నెమళ్లకు రక్షణ కరవు!

- ఉచ్చులు వేసి వన్యప్రాణుల వేట.. అటవీశాఖ అధికారులు నిద్రలోనా?
- వేములపల్లి శివారులో నెమళ్లను పట్టి చంపుతున్నారంటూ ఆరోపణలు
- గతంలోనూ అడవి జంతువులను వేటాడి విక్రయించిన ఘటనలపై ఫిర్యాదులు
- వెంటనే రంగంలోకి దిగి నెమళ్లను కాపాడాలని గ్రామస్థుల విజ్ఞప్తి

(భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో వన్యప్రాణుల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని వేములపల్లి గ్రామ శివారులోని పెద్దవాగు మామిడి తోట ప్రాంతంలో నెమళ్లు సంచరిస్తుండగా.. వాటిని ఉచ్చులు వేసి పట్టుకుని చంపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నెమళ్లు దేశ జాతీయ పక్షి కావడంతో వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నప్పటికీ, వాటి రక్షణకు అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

నెమళ్లను వేటాడేందుకు ఉచ్చులు ఏర్పాటు చేస్తున్న వారిపై నిఘా పెట్టి, వాటిని తొలగించి వన్యప్రాణులను రక్షించాలని కోరుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏది?**

భూపాలపల్లి జిల్లాలో గతంలోనూ అడవి జంతువులను వేటాడి హనుమకొండ ప్రాంతంలో విక్రయించినట్లు ఆరోపణలు వచ్చిన విషయాన్ని స్థానికులు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు మొగుళ్లపల్లి మండలంలో నెమళ్లను లక్ష్యంగా చేసుకుని వేట సాగుతున్నట్లు వస్తున్న ఆరోపణలతో ఆందోళన వ్యక్తమవుతోంది.

వన్యప్రాణుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన అటవీశాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని స్థానికులు కోరుతున్నారు. వేములపల్లి గ్రామ శివారులోని పెద్దవాగు ప్రాంతంలో తక్షణమే తనిఖీలు నిర్వహించి, ఉచ్చులను గుర్తించి తొలగించడంతో పాటు నెమళ్ల వేటకు పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

నెమళ్లకు ముప్పు ఉందన్న ఫిర్యాదులపై అటవీశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు. వన్యప్రాణుల సంరక్షణలో నిర్లక్ష్యం లేకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, నెమళ్లకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ కార్యాలయంలో

# ‘షాడో అధికారి’ ఎవరు?

**వరంగల్ ఉమ్మడి జిల్లా -- జోర్ధార్ ప్రతినిధి:** మహిళా శిశు సంక్షేమ శాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల (ఆర్జేడీ) కార్యాలయంలో ఒక ఉద్యోగి వ్యవహారశైలి, దీర్ఘకాలంగా ఒకే కార్యాలయంలో కొనసాగుతున్న తీరుపై శాఖ లోని కొంతమంది సిబ్బందిలో చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

**ఎన్నేళ్లుగా ఒకే కార్యాలయంలో డిప్యూటేషన్?**

సదరు ఉద్యోగి ఎన్ని సంవత్సరాలుగా ఆర్జేడీ కార్యాలయంలో కొనసాగుతున్నారు? డిప్యూటేషన్ నిబంధనల ప్రకారం ఒకే కార్యాలయంలో ఇంతకాలం కొనసాగేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారు? అనే ప్రశ్నలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

**గతంలో వచ్చిన వార్తలపై అధికారులు స్పందించారా?**

గతంలో కూడా సదరు ఉద్యోగి వ్యవహారశైలిపై పత్రికల్లో కథనాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఆ కథనాలపై శాఖ ఉన్నతాధికారులు స్పందించారా? ఏమైనా విచారణ నిర్వహించారా? నిర్వహించి ఉంటే దాని ఫలితం ఏమిటి? అన్నది వెల్లడించాల్సిన అవసరం ఉందని సిబ్బంది కోరుతున్నారు.

**‘ఆయన చెబితేనే ఫైలు కదులుతుంది’ అన్న చర్చ ఎందుకు?**

ఆర్జేడీ కార్యాలయంలో కొన్ని ఫైళ్లు, పరిపాలనా వ్యవహారాలు సదరు ఉద్యోగి సూచనలు లేకుండా ముందుకు సాగవన్న అభిప్రాయాలు సిబ్బంది నుంచి వ్యక్తమవుతున్నట్లు సమాచారం.

అసలు ఒక ఉద్యోగికి ఇంతటి పరిపాలనా ప్రాధాన్యత ఎలా ఏర్పడింది? అధికారికంగా ఆయనకు ఉన్న బాధ్యతలు ఏమిటి? ఆయన పరిధి ఎంతవరకు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**జిల్లాల సిబ్బందిపై పెత్తనం?**

ఆర్జేడీ పరిధిలోని వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కూడా సదరు ఉద్యోగి సూచనల ప్రకారమే వ్యవహరించాల్సిన పరిస్థితి ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇవి నిజమైతే శాఖలో అధికారిక హోదా, బాధ్యతలు, పరిపాలనా అధికారాల విషయంలో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**ఏ జిల్లాకు వెళ్లినా ‘అతిథి మర్యాదలు’ ఎందుకు?**

సదరు ఉద్యోగి అధికారిక పనుల నిమిత్తం ఇతర జిల్లాలకు వెళ్లినప్పుడు ప్రత్యేక అతిథి మర్యాదలు లభిస్తున్నాయనే చర్చ కూడా ఉద్యోగ వర్గాల్లో ఉంది.

ప్రత్యేకంగా విచారణలు, తనిఖీలు లేదా అధికారిక పర్యటనల సమయంలో వసతి, భోజనం తదితర ప్రత్యేక ఏర్పాట్లు ఎందుకు చేయాల్సి వస్తోంది? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**‘సాగరం’ లేకపోతే పని జరగదా?**

సిబ్బంది మధ్య వినిపిస్తున్న ‘సాగరం లేకపోతే పని జరగదు’ అనే వ్యాఖ్యల వెనుక అసలు వాస్తవం ఏమిటో శాఖ ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఒక ఉద్యోగి చుట్టూ ఇలాంటి అభిప్రాయం ఏర్పడటం శాఖ పరిపాలనా వ్యవస్థకు మంచిదేనా? అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

**విచారణలకు వెళ్లినప్పుడు ప్రత్యేక మర్యాదలు ఎందుకు?**

విచారణ లేదా తనిఖీల కోసం అధికారులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు విందులు, వసతి, కాటేజీలు వంటి ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

అధికారిక విచారణలో ఉన్న అధికారులు లేదా సిబ్బందికి ఇలాంటి ప్రత్యేక మర్యాదలు అవసరమా? వాటి ఖర్చులు ఎవరు భరిస్తున్నారు? శాఖ నిబంధనలకు అనుగుణంగానే ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయా? అన్న విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**‘గుమస్తాకే ఇన్ని మర్యాదలా?’ -- సిబ్బంది ఆవేదన**

“ఒక కార్యాలయంలో సాధారణ ఉద్యోగి స్థాయిలో ఉన్న వ్యక్తికి ఇంతటి ప్రాధాన్యత, ప్రత్యేక మర్యాదలు ఎందుకు?” అంటూ కొంతమంది సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఇక్కడ అసలు ప్రశ్న వ్యక్తిగతంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం కాదు. ప్రభుత్వ కార్యాలయంలో నిబంధనలు అందరికీ సమానంగా అమలవుతున్నాయా?

పరిపాలనా వ్యవస్థ పారదర్శకంగా పనిచేస్తుందా? అన్నదే ప్రధాన అంశం.

**ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలి**

ఆర్జేడీ కార్యాలయంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న డిప్యూటేషన్లు, ఫైళ్ల నిర్వహణ, జిల్లాలపై అనధికారిక ప్రభావం, అధికారిక పర్యటనల సమయంలో జరిగే అతిథి మర్యాదలు, విచారణల సమయంలో జరిగే ఏర్పాట్లు తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.

ఆరోపణల్లో వాస్తవం ఎంత? అపోహలు ఎంత? అన్నది తేల్చేందుకు శాఖాపరమైన పరిశీలన లేదా విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని పలువురు కోరుతు న్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యక్తుల ప్రభా వం కాకుండా నిబంధనలు, పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన కొనసాగాల్సిన అవసరం ఉందని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఈ కథనంలో మీ వద్ద ఉన్న

# 650 కేసుల్లో 115కే ప్రాసిక్యూషన్ అనుమతి

- **అవినీతి అధికారులకు రక్షణ కవచంగా మారుతున్న జాప్యం..**
- **ఏసీబీ కేసులకు అనుమతుల అడ్డంకి!**
- **ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఫైళ్లు.. శిక్షలు పడకపోతే ఉద్యోగుల్లో తప్పుడు సంకేతాలు**




**(హైదరాబాద్ జోర్ధార్ ప్రతినిధి)** అవినీతిపై ఉక్కుపాదం మోపాల్సిన వ్యవస్థలోనే అనుమతుల జాప్యం ప్రధాన అడ్డంకిగా మారుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి అధికారులపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) కేసులు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసినా.. న్యాయస్థానాల్లో ప్రాసిక్యూషన్‌కు అవసరమైన ప్రభుత్వ అనుమతులు సకాలంలో అందకపోవడంతో వందలాది కేసులు ముందుకు సాగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2014లో 101 కేసులు అనుమతుల కోసం పెండింగ్‌లో ఉండగా.. 2021 నాటికి ఆ సంఖ్య 322కు చేరింది. 2025 చివరి నాటికి మొత్తం 650 కేసులు అనుమతుల కోసం ఎదురుచూస్తుండగా, కేవలం 115 కేసులకే అనుమతులు లభించినట్లు అందిన వివరాలు వెల్లడిస్తున్నాయి. అంటే పెద్ద సంఖ్యలో కేసులు ఇప్పటికీ అనుమతుల దశలోనే నిలిచిపోయిన పరిస్థితి కనిపిస్తోంది.

**14 ఏళ్లకూ అనుమతి!**

అనుమతుల జాప్యం ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఓ కేసు ఉదాహరణగా నిలుస్తోంది. 2010లో నమోదైన కేసుకు 2024లో ప్రాసిక్యూషన్ అనుమతి లభించింది. అంటే సుమారు 14 ఏళ్ల పాటు ఫైలు కదలలేదు. ఈలోగా నిందిత అధికారి పదవీ విరమణ చేయడం, ఉద్యోగ ప్రయోజనాలు పొందడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో అవినీతి కేసుల్లో వేగవంతమైన న్యాయం ఎలా సాధ్యమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఏసీబీ శ్రమ.. శాఖల టేబుళ్లపై ఫైళ్లు!**

ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి, ఆధారాలు సేకరించి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ.. అనంతరం ప్రాసిక్యూషన్ అనుమతి కోసం పంపిన ఫైళ్లు సంబంధిత శాఖల ఉన్నతాధికారుల వద్దే నిలిచిపోతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని కేసుల్లో ఉద్దేశపూర్వకంగా అభిప్రాయాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2023 నుంచి దాదాపు 20 కేసులను కోర్టుకు పంపకుండా శాఖాపరమైన చర్యలతోనే ముగించినట్లు సమాచారం.

**అక్రమాస్తుల విలువ వందల కోట్లు!**

ఈ ఏడాది ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ ఏసీబీ భారీ అక్రమ సంపాదనను గుర్తించినట్లు సమాచారం.

డిప్యూటీ కలెక్టర్ స్థాయి నుంచి డీఎస్పీ, ఈఈ స్థాయి అధికారుల వరకు పలువురిపై కేసులు నమోదయ్యాయి. కొన్ని కేసుల్లో గుర్తించిన ఆస్తుల విలువ రూ.25 కోట్ల వరకు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమేనని, బహిరంగ మార్కెట్ విలువ మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నట్లు సమాచారం.

**శాఖల వారీగా ఎందుకు జాప్యం?**

అనుమతులు పెండింగ్‌లో ఉన్న శాఖల్లో రెవెన్యూ తర్వాత విద్యుత్, పోలీసు, పౌరసరఫరాలు, మున్సిపల్ శాఖలు ఉండటం యాదృచ్ఛికమేనా? అవినీతిపై ‘జీరో టాలరెన్స్’ అని ప్రకటిస్తూనే.. కేసుల ప్రాసిక్యూషన్‌కు అనుమతులు ఇవ్వడంలో జాప్యం చేయడం ద్వంద్వ వైఖరి కాదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**కాలపరిమితి తప్పనిసరి చేయాలి**

ఏసీబీ అధికారులు కష్టపడి కేసులు నమోదు చేసిన తర్వాత వాటిని కోర్టులో నిలబెట్టేందుకు అవసరమైన ఆధారాలు, అనుమతులు సకాలంలో అందాలి. ప్రాసిక్యూషన్ అనుమతులపై స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణయం తీసుకోకపోతే బాధ్యత వహించే విధానం తీసుకురావాలన్న డిమాండ్ పెరుగుతోంది.

అవినీతిపరులకు శిక్ష పడకపోతే.. అది ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, ఇతర ఉద్యోగుల్లోనూ ‘అవినీతి చేసినా చివరకు తప్పించుకోవచ్చు’ అనే తప్పుడు సంకేతాన్ని పంపే ప్రమాదం ఉంది. రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, నిబంధనల ప్రకారం ప్రాసిక్యూషన్ అనుమతులు సకాలంలో మంజూరు చేసి కేసులను న్యాయస్థానాల ముందుకు తీసుకెళ్లినప్పుడే ప్రజలకు నిజమైన మేలు జరుగుతుంది.

దాడులు.. అరెస్టులు.. ప్రకటనలతో సరిపెట్టకుండా, కేసులకు తుది న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఏసీబీ శ్రమ వృథా కాకుండా, అనుమతుల ప్రక్రియలో పారదర్శకతతో పాటు కాలపరిమితి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# ఐఏఎస్ అధికారి భూపాలపల్లి జిల్లా

## మాజీ కలెక్టర్ భవేష మిశ్రా మీదచర్య ఉండదా ??




- **తెరపైకి వచ్చిన భూపాలపల్లి భూ కుంభకోణం**
- **అవినీతిపై చర్యల్లేకపోతే తప్పుడు సంకేతాలు**

**(హైదరాబాద్/ వరంగల్/ భూపాలపల్లి/ జోర్ధార్ ప్రతినిధి)** తప్పు చేసిన సివిల్ సర్వీస్ అధికారి భవేష్ మిశ్రా మీద చర్య తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందా? అవును అనిపిస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం శివారు కొత్తపల్లి సర్వే నంబర్ 171లోని 777.24 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు భూమిలో 106.34 ఎకరాల విలువైన అటవీ భూమిని గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన వ్యవహారం మళ్లీ చర్చనీయాంశమైంది. దాదాపు రూ.500 కోట్ల విలువైన ఈ భూమి అటవీ శాఖదా? ప్రైవేటు వ్యక్తులదా? అనే వివాదం సుప్రీంకోర్టు వరకు వెళ్లింది.

**సుప్రీంకోర్టును తప్పుదోవ పట్టించారా?**

ఈ కేసులో అప్పటి భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా సమర్పించిన నివేదిక, అఫిడవిట్ పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని వార్తా కథనం పేర్కొంది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన కలెక్టరే ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ రాజేష్ బిందాల్ ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ ను తప్పుబట్టిందని, 106.34 ఎకరాలు అటవీ శాఖకే చెందుతాయని స్పష్టమైన తీర్పు ఇచ్చిందని కథనం తెలిపింది.

**5 లక్షల జరిమానా -- ప్రజాధనంతోనా?**

తప్పుడు అఫిడవిట్ కారణంగా భవేష్ మిశ్రాపై రూ.5 లక్షల జరిమానా విధించినట్లు, అయితే ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖాతా / జిల్లా మినరల్ ఫండ్ నుంచి చెల్లించారనే ఆరోపణ ఇప్పుడు కలకలం రేపుతోంది. అధికారి తప్పుకు ప్రజల సొమ్ముతో జరిమానా కట్టడం ఏమిటని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**అసెంబ్లీలో సీఎం హామీ -- జిల్లాలో చర్చ**

ఈ భూ కుంభకోణంపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి స్వయంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా చర్చ మొదలైంది. ఐఏఎస్ అధికారితో పాటు ఈ కుంభకోణంలో భాగస్వాములైన ఇతర అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారా? లేక ఎప్పటిలాగే తుస్సుమంటుందా? అనేది ఇప్పుడు హాట్ టాపిక్.

**అధికారులను కాపాడే విచారణేనా?**

విలువైన భూములను ప్రైవేటుకు కట్టబెట్టడంలో సహకరించిన అధికారులను కాపాడేందుకే నామమాత్రపు శాఖాపరమైన విచారణ జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ అండదండలతో రెవెన్యూ అధికారులు అనుకూల నివేదికలు ఇచ్చి తప్పులను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని కథనం ఆరోపించింది.

**సీబీఐ విచారణ డిమాండ్**

అంతర్గత విచారణ కాదు, మాజీ కలెక్టర్ భవేష్ మిశ్రాతో సహా అప్పటి అధికారులపై సీబీఐ విచారణ జరిపించాలని జిల్లా ప్రజలు, మేధావులు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతిపై చర్య తీసుకోకపోతే ప్రభుత్వం తప్పుడు సంకేతాలు పంపినట్లేనని వారు హెచ్చరిస్తున్నారు.

# విదేశీ విద్య నిధులు

# వెంటనే విడుదల చేయాలి

- **నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలతో విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన**

**హైదరాబాద్,(జోర్ధార్ ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్య కోసం మంజూరు చేసిన నిధులు పూర్తిస్థాయిలో అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 2023లో విదేశీ విద్యాభ్యాసం కోసం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల వరకు దశలవారీగా చెల్లించేందుకు మంజూరు పత్రాలు జారీ చేసినప్పటికీ, నిధుల విడుదలలో జాప్యం జరిగిందని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్రాహ్మణ సంఘాల నాయకులు సుశీల్ కుమార్, సుధాకర్ పలుమార్లు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్కలను కలిసి విద్యార్థుల పరిస్థితిని వివరించడంతో ఒక్కో విద్యార్థికి సుమారు రూ.10 లక్షల వరకు ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. అయితే మిగిలిన సుమారు రూ.10 లక్షల నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని తల్లిదండ్రులు తెలిపారు.

నూతనంగా ఎన్నికైన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్‌ను కలిసి సమస్యను వివరించగా, ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కారణంగా నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని తెలిపినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. విదేశీ విద్యకు వెళ్లిన 31 మంది విద్యార్థులు బ్యాంకు రుణాల ఈఎంఐలు చెల్లించలేకపోవడంతో నోటీసులు అందుతున్నాయని వారు తెలిపారు. కొందరు విద్యార్థులు చదువు పూర్తయి రెండేళ్లు గడిచినా ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్న నేపథ్యంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేకంగా రూ.25 కోట్ల నిధులు మంజూరు చేసి విదేశీ విద్యకు వెళ్లిన విద్యార్థులకు బకాయిలను వెంటనే చెల్లించాలని వారు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం..

# తెలంగాణ మహిళ దుర్మరణం..!

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదం లో తెలంగాణకు చెందిన ఓ మహిళ మృతిచెందారు. ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి వచ్చిన ట్రక్కు బలంగా ఢీకొట్టడంతో ఘోరం జరిగిపోయింది. ఆ కారులో ఉన్న తెలంగాణ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరణించిన మహిళను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన దారం సుప్రియగా గుర్తించారు.

ఈ ఘటనతో సుప్రియ కుటుంబంలో, మహబూబాబాద్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఉద్యోగ రీత్యా అమెరికాలోని మిస్సోరిలో నివసిస్తున్న 31 ఏళ్ల సుప్రియ.. ఇవాళ తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) కారులో వెళుతున్నారు.



అదే సమయం లో వారి వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక ట్రక్కు కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుప్రియ అక్కడికక్కడే మృతిచెం దింది. ఆమెతోపాటు కారులో ఉన్న మరో భారతీయ యువతికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. కాగా సుప్రియ భర్త కొడుమూరి రంజిత్, అత్తమామలు కొడుమూరి వెంకటేశ్వర్లు, రాధిక మహబూబాబాద్ పట్టణంలోని వీరభద్ర అపార్ట్‌మెంట్స్‌లో నివసిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ఏర్పాట్లపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. సుప్రియ మరణ వార్త తెలియడంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు

# రైతులకు సరిపడా విద్యుత్ అందించాలని

# బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

**సూర్యాపేట :** రైతులకు వ్యవసాయానికి సరిపడా కరెంటు అందించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి ఎక్స్ రోడ్ తండ వద్ద ఉన్న సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని వాపోయారు.

అసలే వర్షాకాలంలో వర్షాలు లేక తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నకు, కరెంటు కోతలు మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# రాయపర్తి తెలుగు లెక్చరర్‌పై సర్టిఫికెట్ల ఆరోపణలు!

- విచారణకు ఆదేశాలు.. ఖమ్మం డీఐఈఓకు బాధ్యతలు
- విద్యా రికార్డులు, అర్హతలు, వయస్సు వివరాలపై సమగ్ర పరిశీలన




**(వరంగల్ జోర్దార్ నిఘా బృందం)**వరంగల్ జిల్లా రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ (తెలుగు--2023)గా పనిచేస్తున్న అజ్మీర రాజేందర్, తండ్రి లాలు నాయక్పై వచ్చిన పలు ఆరోపణలు ఇప్పుడు శాఖాపరమైన విచారణకు దారితీశాయి. విద్యా ధ్రువపత్రాలు, స్టడీ రికార్డులు, భాషా అర్హత, పుట్టిన తేదీ తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదును పరిశీలించిన ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు.
డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ, హైదరాబాద్ కార్యాలయం నుంచి 31.07.2026న జారీ చేసిన మెమో ద్వారా ఉస్మానియా యూనివర్సిటీ, తార్నాకకు చెందిన ఎస్. నారాయణ 06.07.2026న సమర్పించిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి చర్యల నివేదిక సమర్పించాలని వరంగల్ ఆర్జేడీని ఆదేశించారు.
దీంతో ఆర్జేడీ వరంగల్ ఎ. గోపాల్ 06.08.2026న జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా ఖమ్మం డీఐఈఓ కె. రవిబాబును విచారణాధికారిగా నియమించారు. విచారణను 10 రోజుల్లో పూర్తి చేసి, సాక్ష్యాధారాలను పరిశీలించి ప్రతి ఆరోపణపై స్పష్టమైన నిర్ధారణలు, సిఫార్సులతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**20న రాయపర్తిలో విచారణ**

విచారణాధికారిగా నియమితులైన ఖమ్మం డీఐఈఓ 14.08.2026న నోటీసు జారీ చేస్తూ 20.08.2026 ఉదయం 10.30 గంటలకు రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విచారణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ఫిర్యాదులో ఏముంది?**

ఫిర్యాదులో ప్రధానంగా పలు అంశాలపై అనుమానాలు వ్యక్తం చేసినట్లు సమాచారం.

**స్టడీ సర్టిఫికెట్లపై సందేహాలు:** 1--5, 6--7 తరగతుల స్టడీ సర్టిఫికెట్లలో విద్యా సంవత్సరాల నమోదులో ఓవర్‌రైటింగ్ లేదా మార్పులు జరిగి ఉండవచ్చన్న ఆరోపణలు ఉన్నాయి.

**విద్యా రికార్డులపై ప్రశ్నలు:** 8, 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్‌కు సంబంధించిన సాధారణ రెగ్యులర్ విద్యా రికార్డుల విషయంలో స్పష్టత లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

**తెలుగు భాషా అర్హతపై అభ్యంతరాలు:** పోస్టు గ్రాడ్యుయేషన్‌కు ముందు తెలుగు భాషను చదివిన విద్యా నేపథ్యంపై అనుమానాలు ఉన్నాయని, ఈ అంశాన్ని కూడా విచారణలో తేల్చాలని ఫిర్యాదుదారు కోరినట్లు సమాచారం.

**వయస్సు వివరాలపై వ్యత్యాసాలు:** నమోదైన పుట్టిన తేదీ, విద్యా కాలక్రమం మధ్య పొంతనపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి.

**రెగ్యులరైజేషన్ సమయంలో సమాచారం:** కాంట్రాక్ట్ లెక్చరర్‌గా సేవల క్రమబద్ధీకరణ సమయంలో జరిగిన ధ్రువపత్రాల పరిశీలనలో తప్పుడు సమాచారం సమర్పించారన్న ఆరోపణ కూడా ఫిర్యాదులో ఉన్నట్లు పేర్కొన్నారు.

**నిజానిజాలు తేల్చాల్సిందే!**

అయితే పై అంశాలన్నీ ప్రస్తుతం ఫిర్యాదులో చేసిన ఆరోపణలు మాత్రమే. వాటి నిజానిజాలు అధికారిక విచారణలో తేలాల్సి ఉంది. అందు వల్ల సంబంధిత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి అసలు రికార్డులను తెప్పించి, ధ్రువపత్రాలను నేరుగా ధృవీకరించడం ద్వారా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.
సొంత జిల్లా అధికారులకు బదులుగా ఖమ్మం డీఐఈఓను విచారణాధికారిగా నియమించడం నిష్పాక్షిక విచారణకు అవకాశం కల్పిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**విచారణ నివేదికపై ఉత్కంఠ**

ప్రతి ఆరోపణపై స్పష్టమైన ఫైండింగ్ ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించిన నేపథ్యంలో విచారణ నివేదిక కీలకంగా మారింది. ఆరోపణలు రుజువైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా, ఆరోపణలు నిరాధారమని తేలితే అదే విషయాన్ని స్పష్టంగా వెల్లడించాల్సి ఉంటుంది. ఎలాంటి జాప్యం లేకుండా సమగ్ర విచారణ పూర్తి చేసి వాస్తవాలను తేల్చాలని విద్యాశాఖ వర్గాలు, ఫిర్యాదుదారులు కోరుతున్నారు.

## పూల బుట్టలు వాళ్ళు..!

అనునిత్యం తరగతి గదుల్లో
మాటల ఊటలై
బ్రతుకు సమరం చేస్తారు..!

ప్రశ్నించే పసి హృదయాలకు
విసుకు లేకుండా
తల్లిలా జ్ఞాన బోధలు చేస్తారు..!

మనసుల్లో బాధను దాచుకుంటూ
పెదాలపై చెరగని చిరునవ్వులతో
విద్యాలయాల్లో నడయాడుతుంటారు..!

అందమైన ప్రపంచాన్ని
తమ కళ్ళతో దృశ్యమానం చేస్తూ
పూల బుట్టల్లోని కుసుమాల్లాగుంటారు..!

**( నేడు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా)**



**- గోపగాని రవీందర్**
**9440979882**

# పీఆర్సీని వెంటనే ప్రకటించాలి




పారుపల్లి నాగేశ్వరరావు,కారేపల్లి రాష్ట్ర ప్రభుత్వం రెండో పీఆర్సీ అమలుపై తీవ్ర జాప్యం చేస్తోందని, వెంటనే పీఆర్సీని ప్రకటించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదే విధంగా కాలయాపన చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ ఖమ్మం జిల్లా సింగరేణి మండల 13వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.
పీఆర్సీ అమలులో 40 నెలలుగా జరుగుతున్న జాప్యం గతంలో ఎన్నడూ లేనిదని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి అసంతృప్తిని తొలగించాలంటే వెంటనే పీఆర్సీని ప్రకటించడంతోపాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదని, ఉద్యోగులు కూడా సమాజంలో అంతర్భాగమనే విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు
.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెండో పీఆర్సీని ప్రకటించాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిర్దీత కాలపట్టిక రూపొందించి అమలు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

**నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

సమావేశంలో మండల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కేవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శిగా బానోత్ మంగీలాల్, ఉపాధ్యక్షులుగా ఆర్. నాగలక్ష్మి, ఎస్. పవన్ కల్యాణ్, కోశాధికారిగా ఏటుకూరి నాగేశ్వరరావు, మండల ఆడిటర్‌గా దార రాంబాబు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా మద్దినేని నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా పి. రామారావు, జి. సంతూలాల్, ఎన్. శివకోటి, కె. నరేంద్ర, ఎ. సుజాత, జి. కిరణ్, బి. బాలకృష్ణ, ఎస్. స్రవంతి, జి. వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో జిల్లా నాయకులు రాందాస్, రాంబాబు, ఉద్దండ్, సురేష్‌తోపాటు నాగలక్ష్మి, ఫణికుమార్, రాములు, రమేష్, కృష్ణ,
దీప, సునీత, కమల, సామ్రా జ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, ఉషారాణి, సోమయ్య చారి, రామకృష్ణ, తులసీదాస్, మురళి, జి. హేమ తదితరులు పాల్గొన్నారు

# వయస్సు పెరుగుతున్నకొద్దీ మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవాలి.. ఎందుకంటే..



మనిషి ఆలోచించడం, జ్ఞాపకాలను గుర్తుంచుకోవడం, ఇతరులతో మాట్లాడడం, చుట్టూ ఉన్న వారితో సంబంధాలు ఏర్పరచుకోవడం వంటి ప్రతి అంశంలో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే మెదడు ఆరోగ్యంపై అవగాహన చాలాసార్లు జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఇతర మార్పులు స్పష్టంగా కనిపించిన తర్వాతే మొదలవుతుంది. వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మరింత ముఖ్యమవుతోంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో స్వతంత్రంగా జీవించడానికి, సామాజికంగా చురుకుగా ఉండటానికి, రోజువారీ పనులను సక్రమంగా నిర్వహించడానికి మెరుగైన జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం అవసరం. వయసుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణత కొందరిలో డిమెన్షియాకు దారితీసే అవకాశం ఉంది. అందుకే మెదడు ఆరోగ్యంపై చిన్న వయసు నుంచే దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మెదడులో జీవసంబంధమైన మార్పులు మొదటి జ్ఞాపకశక్తి లోపం కనిపించకముందే ప్రారంభమవుతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలోని గుండె, జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యం కూడా మెదడు పనితీరుతో పరస్పరం అనుసంధానమై ఉంటాయి. జీవితాంతం మెదడును చురుకుగా ఉంచడం ద్వారా కాగ్నిటివ్ రిజర్వ్ ను పెంచుకోవచ్చు. ఇది వయసుతో వచ్చే మార్పులు, మెదడు కణాల పనితీరు తగ్గినప్పటికీ ఆలోచనా సామర్థ్యాన్ని కొంతకాలం మెరుగ్గా కొనసాగించడంలో సహాయపడుతుంది.

**భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడి..**

మెదడు ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం చేసే పెట్టుబడిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఆర్థిక భద్రత కోసం సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా పొదుపు చేసినట్లే, మెదడు ఆరోగ్యానికి కూడా జీవితాంతం మంచి అలవాట్లను కొనసాగించడం అవసరం. దీనికోసం ప్రత్యేకమైన లేదా కష్టమైన పద్ధతులు పాటించాల్సిన అవసరం లేదు. రోజువారీ జీవితంలో పాటించే ఆరోగ్యకరమైన అలవాట్లే మెదడుకు బలమైన, అనుకూలమైన నాడీ సంబంధాలను అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి. అదే సమయంలో మెదడు పనితీరులో మార్పులకు సంబంధించిన కొన్ని లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. తరచూ స్వల్పకాలిక విషయాలను మర్చిపోవడం, ఒకే ప్రశ్నను పదేపదే అడగడం, రోజువారీ వస్తువులను తరచూ ఎక్కడ పెట్టారో మర్చిపోవడం, పరిచయమైన పదాలను గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది పడడం, సాధారణ పనులు చేయడంలో సమస్యలు ఎదురవడం లేదా బాగా తెలిసిన ప్రదేశాల్లోనే దారి తప్పడం వంటి లక్షణాలను వృద్ధాప్యంలో సహజమైన మార్పులుగా భావించకూడదు. ఇవి ప్రతిసారీ డిమెన్షియాకు సంకేతాలు కాకపోయినా, వైద్యుల ద్వారా కారణాన్ని తెలుసుకోవడం అవసరం. డిప్రెషన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి కొన్ని కారణాలను గుర్తించి చికిత్స చేయడం ద్వారా సమస్యను పూర్తిగా తగ్గించే అవకాశం కూడా ఉంటుంది.

**జీవనశైలి ఎంపికలు ముఖ్యం..**

మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రతి రోజూ చేసే జీవనశైలి ఎంపికలు కీలకంగా ఉంటాయి. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వల్ల మెదడుకు రక్తప్రసరణ మెరుగుపడి కొత్త నాడీ సంబంధాల అభివృద్ధికి సహాయపడుతుంది. వారంలో చాలా రోజుల పాటు రోజుకు కనీసం 30 నిమిషాల వేగవంతమైన నడక కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన నిద్ర కూడా అంతే ముఖ్యం. లోతైన నిద్ర సమయంలో మెదడు తనలో పేరుకుపోయే కొన్ని హానికరమైన ప్రోటీన్లను తొలగించే ప్రక్రియను నిర్వహిస్తుంది. క్రమంగా ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం ఈ సహజ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. సామాజికంగా చురుకుగా ఉండడం కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడడం, ఆలోచనలు పంచుకోవడం, సమాజంతో అనుబంధంగా ఉండడం ద్వారా మెదడు వివిధ సామాజిక అంశాలను నిరంతరం విశ్లేషిస్తూ చురుకుగా ఉంటుంది. అలాగే కొత్త విషయాలు నేర్చుకోవడం కూడా మెదడును సవాలు చేస్తుంది. కొత్త భాష నేర్చుకోవడం, సంగీత వాయిద్యం సాధన చేయడం లేదా కొత్త ప్రదేశాలు, మార్గాలను అన్వేషించడం వంటి అనుభవాలు కొత్త నాడీ సంబంధాల ఏర్పాటును ప్రోత్సహిస్తాయి.

**అనేక అంశాల్లో మార్పులు అవసరం..**

డిమెన్షియా ప్రమాదానికి సంబంధించిన అనేక అంశాల్లో జీవితకాలంలో మార్చుకోగలిగే కారణాలు కూడా ఉన్నాయని 2024 లాన్సెట్ కమిషన్ నివేదిక సూచిస్తోంది. బాల్యంలో విద్య నుంచి అధిక రక్తపోటు, మద్యపానం, శారీరక చురుకుదనం వరకు పలు అంశాలు భవిష్యత్తులో మెదడు ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. అందువల్ల జ్ఞాపకశక్తి తగ్గడం లేదా ఆలోచనా సామర్థ్యంలో మార్పులు వచ్చిన తర్వాత మాత్రమే మెదడు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం కాకుండా, చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవడం అవసరం. మెదడు ఆరోగ్యాన్ని కూడా ఇతర శారీరక ఆరోగ్య అంశాల మాదిరిగానే రోజువారీ ఆరోగ్య సంరక్షణలో భాగంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. స్పష్టంగా ఆలోచించడం, స్వతంత్రంగా జీవించడం, కుటుంబం, సమాజంతో చురుకుగా అనుబంధం కొనసాగించడం వంటి సామర్థ్యాలను ఎక్కువ కాలం కాపాడుకోవాలంటే ముందుగానే మెదడు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు

## జీఎస్టీ కౌన్సిల్‌లో కీలక మార్పులు..

## అధికారులకు అరెస్టు చేసే హక్కు తొలగింపు

జీఎస్టీ కౌన్సిల్‌లో కీలక మార్పులు రాబోతున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్ 7న న్యూఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో జీఎస్టీ అమలులో కీలక మార్పులు చేపట్టడంతోపాటు, కొత్త నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధానంగా జీఎస్టీ విషయంలో అవకతవకలకు పాల్పడిన వారిని అరెస్టు చేసే అధికారాన్ని రద్దు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. కొత్త తరం జీఎస్టీ సంస్కరణలపై కేంద్ర ఆర్థిక శాఖ దృష్టిపెట్టింది.
పన్నులు వసూలు చేసే వ్యవస్థలు మరింతగా పౌరులకు అనుకూలంగా, అలాగే, పన్నును త్వరగా రికవరీ చేసేలా ఈ వ్యవస్థల్ని తీర్చిదిద్దాలని కేంద్రం భావిస్తోంది. అధికారికంగా ప్రభుత్వం నుంచి ప్రకటన రానప్పటికీ.. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. జీఎస్టీ అధికారులకు నిందితుల్ని అరెస్టు చేసేందుకు ఉన్న హక్కును తొలగించబోతున్నారు. ఇకపై జీఎస్టీ అధికారులు ఎవరినీ అరెస్టు చేయడానికి వీల్లేదు. అలాగే, ఎవరినైనా అరెస్టు చేయాలంటే ముందుగా చట్టపరమైన అనుమతి తీసుకోవాలి. ఇప్పటికే అమలులో ఉన్న సెక్షన్ 69 ప్రకారం నిందితుల్ని జీఎస్టీ అధికారులు అరెస్టు చేయరాదు. ఇందుకోసం కోర్టు నుంచి అనుమతి పొందాలి. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించబోతున్నారు.




పన్ను ఎగవేతలో విచారణ జరిపేందుకు ఉన్న కనిష్ఠ పరిమితిని రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు పెంచబోతున్నారు. అంటే, తక్కువ పన్ను ఎగవేతదారులపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోరు. అధికారులకు అరెస్టు చేసే హక్కును తొలగిస్తున్నప్పటికీ.. పన్ను వసూలు చేసే అధికారాన్ని మాత్రం అలాగే ఉంచుతారు. పన్నులపై జరిమానా విధించే హక్కు కూడా అధికారులకు ఉంటుంది. డాటా ఆధారంగానే చర్యలు తీసుకునేలా కొత్త నిబంధనలు ఉండనున్నాయి

# ఓఆర్‌ఆర్‌పై కారును ఢీ కొట్టిన డీసీఎం ఇద్దరి పరిస్థితి విషమం..!



**సంగారెడ్డి :** పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్ రోడ్ ఎగ్జిట్ 4 నుంచి ఎగ్జిట్ 3కి వస్తున్న కారు ప్రమాదానికి గురైంది. డీసీఎం ఢీ కొట్టడంతో కారు ఎగిరి పక్కనున్న రోడ్డుపై పడింది. ఈ ఘటనలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. దాంతో, వారిని వెంటనే హైటెక్ సిటీ లోని యశోద ఆసుపత్రికి తరలించారు.
ఆదివారం రాత్రి ఔటర్ రింగ్ రోడ్ పైన వెళుతున్న కారును డీసీఎం ఢీ కొట్టింది. వేగంతో డీసీఎం ఢీకొట్టడంతో కారు ఎగిరి సైడ్ రోడ్‌లో పడింది. పక్క లేన్‌లో వస్తున్న కారు.. ఈ కారు ఢీ కొని రెండు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని హుటాహుటిన హైటెక్ సిటలోని యశోద ఆసుపత్రికి తరలించారు.
ఘటన స్థలానికి చేరుకున్న పఠాన్ చెరు పోలీసులు వివరాలు నమోదు చేసి కేసు నమోదు చేశారు

# గొంతులో బిస్కెట్ ఇరుక్కొని ఏడాదిన్నర చిన్నారి మృతి..

# మహబూబ్‌నగర్‌లో తీవ్ర విషాదం

మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బిస్కెట్ తింటుండగా గొంతులో ఇరుక్కొని ఏడాది వయసున్న బాబు మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మూసాపేట మండలం సుర్తి తండాకు చెందిన మూడవత్ శ్రీను, మౌనిక దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం రాత్రి పిల్లలు ఇంటి ముందు ఆడుకుంటుండగా.. తల్లి మౌనిక వారికి బిస్కెట్లు ఇచ్చి వంట చేసేందుకు ఇంట్లోకి వెళ్లింది. ఆ సమయంలో ఏడాది వయసున్న పిల్లాడు బిస్కెట్



తింటుండగా అది అనుకోకుండా గొంతులో ఇరుక్కుంది.గొంతులో బిస్కెట్ అడ్డుపడటంతో చిన్నారి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిపడి కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆటోలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.
చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఏడాది వయసులోనే బిడ్డను కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

సోమవారం,
అక్టోబర్ 05 2026



# కష్టాల్లో ఉన్న భారత్‌ను సెంచరీతో ఆదుకున్న రాహుల్.



భారత్, వెస్టిండీస్ మధ్య మూడో వన్డేలో టీమిండియా భారీ స్కోరు చేసింది. న్యూచండీగఢ్‌లోని పీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కేవలం ఒక పరుగు చేసి ఔట్ కాగా, విరాట్ కోహ్లీ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. జేడెన్ సీల్స్ వరుస బంతుల్లో ఇద్దరినీ పెవిలియన్‌కు పంపాడు. రెండు వికెట్లు త్వరగా పడటంతో భారత్‌పై ఒత్తిడి పెరిగింది. ఆ సమయంలో రోహిత్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. రోహిత్ 85 బంతుల్లో 92 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. సెంచరీకి చేరువైన సమయంలో కీమో పాల్ బౌలింగ్‌లో రోహిత్ ఔట్ అయ్యాడు. రుతురాజ్ కూడా 69 బంతుల్లో 57 పరుగులు చేసి జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరాడు.కేఎల్ రాహుల్ విశ్వరూపంరాహుల్‌కు ఈ సిరీస్‌లో ఇదే తొలి బ్యాటింగ్ అవకాశం. వచ్చిన అవకాశాన్ని అతడు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. ఆరంభంలో జాగ్రత్తగా ఆడిన రాహుల్ క్రమంగా గేర్ మార్చాడు. 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత బౌండరీలతో స్కోరును వేగంగా పెంచాడు. కేవలం 80 బంతుల్లోనే వన్డే కెరీర్‌లో 9వ సెంచరీ నమోదు చేశాడు. చివరకు 87 బంతుల్లో 129 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి.చి వర్లో నమన్ ధీర్, కంబోజ్ౌరుపులురాహుల్‌కు నమన్ ధీర్ నుంచి మంచి సహకారం లభించింది. నమన్ధీర్ 21 బంతుల్లో 30 పరుగులు చేశాడు. తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి 9 పరుగులకే ఔట్ అయ్యాడు. అన్షుల్ కంబోజ్ 9 బంతుల్లో 17 పరుగులు చేసి వేగంగా పరుగులు జోడించాడు. దీంతో భారత్ చివరి ఓవర్లలో స్కోరు వేగాన్ని పెంచింది. రాహుల్

# స్టాక్ మార్కెట్లలో జియో సునామీ.. ఐపీఓకు డేట్ ఖరారు..! ఎప్పుడంటే..?




భారత టెలికాం రంగంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన జియో ప్లాట్‌ఫామ్స్.. ఇప్పుడు దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఒక మైలురాయిని సృష్టించడానికి సన్నద్ధమవుతోంది. దేశంలోనే అతిపెద్ద ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఖూా)తో మార్కెట్లోకి ప్రవేశించడానికి రంగం సిద్ధమైంది. ఈ మెగా ఆఫరింగ్ ద్వారా జియో సుమారు రూ. 37,700 కోట్ల (3.8 బిలియన్ డాలర్లు) భారీ నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గతంలో 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా జారీ చేసిన రూ. 27,870 కోట్ల ఖూా రికార్డును అధిగమించనుంది. జియో ప్లాట్‌ఫామ్స్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను 2026 జూన్ 19న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (రాజుదీ×)కి దాఖలు చేసింది. దీనికి సంబంధించి 2026 ఆగస్టు 28న సెబీ ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదిత ఖూా పూర్తిగా 100 శాతం బుక్-బిల్ట్ ఫ్రెష్ ఇష్యూ రూపంలో రానుంది.ఒక్కో ఈక్విటీ షేర్ ఫేస్ వాల్యూ రూ. 10గా నిర్ణయించారు. అక్టోబర్ 21న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుచుకునే అవకాశం ఉండగా.. ఇష్యూ అక్టోబర్ 23 వరకు కొనసాగనుంది. అక్టోబర్ 28న ఎక్స్ఛేంజీల్లో లిస్టింగ్ అయ్యే అవకాశముందని తెలుస్తోంది. కంపెనీ గరిష్టంగా 27 కోట్ల షేర్లను మార్కెట్‌లోకి జారీ చేయనుంది. ప్రస్తుతం ఈ ఇష్యూలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ (రాఖీూ) అంశం లేదు. ఇష్యూ తర్వాత కంపెనీ చెల్లించే ఈక్విటీ మూలధనంలో ఈ 27 కోట్ల షేర్లు 2.9% వాటాను సూచిస్తాయి. జియో ప్లాట్‌ఫామ్స్ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రమోట్ చేస్తోంది. 2026 మార్చి 30 నాటికి జియో ప్లాట్‌ఫామ్స్‌లో ఆ సంస్థకు 66.43 శాతం వాటా ఉంది. మిగిలిన యాజమాన్యాన్ని వివిధ ఆర్థిక, వ్యూహాత్మక ఇన్వెస్టర్లు, ఇతర వాటాదారులు కలిగి ఉన్నారు.ఈ కొత్త షేర్లను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (దీూజు)తో పాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూజు) రెండింటిలోనూ అధికారికంగా లిస్ట్ చేయనున్నారు. ఈ భారీ ఇష్యూ నిర్వహణ కోసం ఖఖీఱఅ టెక్నాలజీస్ లిమిటెడ్‌ను అధికారిక రిజిస్ట్రార్‌గా నియమించారు. ఈ ఆఫరింగ్‌ను విజయవంతం చేయడానికి 19 మంది సభ్యులతో కూడిన పెద్ద బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. టెలికాం రంగంలో దూసుకుపోతున్న ఈ కంపెనీ రాబోయే రోజుల్లో కొత్త టెక్నాలజీలను తీసుకురావడానికి సిద్ధమవుతోంది. 5+ సేవలను మరింత విస్తృతం చేయడానికి, అలాగే¬ూ× ఆధారిత సేవలను అందించడానికి ఈ నిధులు గణనీయంగా సహాయపడతాయి.

# : కప్పు కొట్టేశాం.. పెద్దల ఆశీర్వాదం తీసుకున్నాం.. వైభవ్ సూర్యవంశీ సంస్కారం చూశారా ?




జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో భారత యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఫైనల్ పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడిన టీమిండియా కుర్రాళ్లు అసాధారణ పోరాట పటిమను కనబరిచారు. బ్యాటింగ్‌లో హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఛేదనలో పాకిస్థాన్ జట్టు కూడా గట్టి పోటీనిచ్చింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 192 పరుగులు మాత్రమే చేయగలిగింది. చివరి వరకు నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ పోరులో భారత బౌలర్లు, ఫీల్డర్లు ఒత్తిడిని జయించి 19 పరుగుల తేడాతో అపురూప విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయంతో భారత్ ఖాతాలో మరో ప్రతిష్టాత్మక స్వర్ణ పతకం చేరింది.అబ్బురపరిచిన వైభవ్ సూర్యవంశీగెలుపు ఆనందంలో మునిగిపోయిన భారత ఆటగాళ్లకు పతక ప్రదానోత్సవ వేడుక అత్యంత భావోద్వేగ క్షణంగా నిలిచింది. ఈ వేడుకలో పాల్గొన్న అంతర్జాతీయ క్రికెట్ మండలి ఐసీసీ ఛైర్మన్ జై షా భారత జట్టు సభ్యులను అభినందించారు. ప్రతి ఆటగాడిని పేరు పేరునా పలకరిస్తూ వారి ప్రదర్శనను ప్రశంసించారు. ఈ క్రమంలోనే యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ జై షా వద్దకు రాగానే, పెద్దలపట్ల గౌరవాన్ని చాటే భారతీయ సాంప్రదాయాన్ని పాటిస్తూ ఆయన పాదాలకు నమస్కరించారు. ఈ హృదయపూర్వక దృశ్యం అక్కడున్న అందరి దృష్టిని ఆకర్షించింది. మైదానంలో దూకుడుగా ఆడే ఈ కుర్రాడు మైదానం వెలుపల చూపిన వినయవిధేయతలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.ఈ టోర్నమెంట్ అంతటా భారత యువ ఆటగాళ్ళు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఒత్తిడిని జయించి ఆడే తత్వంతో పాటు, క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఈ కుర్రాళ్ళు దేశం గర్వపడేలా చేశారు. పాకిస్థాన్‌తో జరిగిన తుది పోరులో బ్యాటర్లు భారీ స్కోరు సాధించడమే కాకుండా, కీలక సమయాల్లో బౌలర్లు రాణించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. ఆసియా వేదికపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేసిన ఈ విజయం భవిష్యత్తు తరాలకు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.పసిడి పతకం గెలిచిన ఆనందం ఒకవైపు ఉంటే, పతక ప్రదాన వేదికపై జరిగిన ఈ వినయపూర్వక సంఘటన మరోవైపు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. క్రీడల్లో గెలుపు ఎంత ముఖ్యమో, పెద్దలపట్ల గౌరవం కూడా అంతే ముఖ్యమని వైభవ్ సూర్యవంశీ నిరూపించారు. ఈ అపురూప క్షణాలు భారత క్రికెట్ అభిమానుల గుండెల్లో చిరకాలం నిలిచిపోతాయి.

# డీమార్ట్‌లో తెలివిగా షాపింగ్ చేయడం ఎలా..?




ఈ చిట్కాలు పాటిస్తే భారీ లాభం పొందొచ్చు..

డీమార్ట్.. ఈ పేరు తెలియనివారు దాదాపుగా ఎవరూ ఉండరు. దేశవ్యాప్తంగా బాగా పాపులర్ అయిన రిటైల్ చైన్ బ్రాండ్ ఇది. తక్కువ ధరకే కిరాణా సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువుల నుంచి దుస్తుల వరకు ప్రతీది ఇక్కడ కొనుగోలు చేయవచ్చు. ఒక్కసారి షాపింగ్‌కు వెళ్తే చాలు.. ఇంట్లోకి అవసరమైన ప్రతీ వస్తువు ఇక్కడ లభిస్తుంది. హోల్‌సేల్ ధరలకే వస్తువులు లభించడమే కాకుండా అనేక ఆఫర్లు, డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఒకటి కొంటే ఒకటి ఉచితం, 50 శాతం డిస్కౌంట్ వంటి ఆఫర్లతో కస్టమర్లను డీమార్ట్ ఎప్పుడూ ఆకట్టుకుంటూ ఉంటుంది. దీంతో ఎక్కువమంది డీమార్ట్‌లో షాపింగ్ చేయడానికి ఇష్టపడుతూ ఉంటారు. అయితే తెలివితో, కొన్ని చిట్కాలు పాటించడం వల్ల డీమార్ట్‌లో షాపింగ్ చేసేటప్పుడు భారీగా డబ్బులు ఆదా చేసుకోవచ్చు. అదెలా అనేది ఇక్కడ చూద్దాం.ఈ చిట్కాలు పాటిస్తే డబ్బులు ఆదా-ముందుగా ఏయే ప్రొడక్ట్స్‌పై ఆఫర్లు ఉన్నాయనేది చూడండి. కొన్ని వస్తువులపై ఆఫర్లు ఎక్కువగా ఉంటాయి. మీకు కావాల్సిన వస్తువుల్లో ఆఫర్లు ఉన్న ప్రొడక్ట్స్‌ను ముందుగా కొనుగోలు చేయండి.

-- పాడవని వస్తువులపై ఆఫర్లు ఉంటే పెద్ద మొత్తంలో ఒకేసారి కొనుగోలు చేయండి. దీని వల్ల మీకు డబ్బులు ఆదా అవుతాయి. ఎక్స్‌ఫరీ డేట్‌లను చెక్ చేసి ఒకేసారి కొనుగోలు చేయండి. బియ్యం, నూనె, పప్పులు వంటివి ఎక్కువ రోజులపాటు పాడవ్వకుండా ఉంటాయి. వాటిని చిన్న ప్యాక్‌లు కాకుండా పెద్ద ప్యాక్‌లు కొనుగోలు చేయడం వల్ల డబ్బులు ఆదా అవుతాయి.

-డీమార్ట్‌కు వెళ్లేటప్పుడు ఒకేసారి షాపింగ్ లిస్ట్ తయారు చేసుకోండి. ఏయే వస్తువులు కొనాలనేది ముందే రాసుకోవడం వల్ల అనవసరైన వస్తువులు కొనకుండా ఉంటారు. వేరే వస్తువులను చూసి ఆకర్షితులైనా.. అది అనవసరమనే భావనలో ఉండటం వల్ల కొనుగోలు చేయరు. దీని వల్ల సమయం కూడా ఆదా అవుతుంది. ముందే లిస్ట్ ప్లాన్ చేసుకోవడం వల్ల ఎంత బడ్జెట్ అవుతుందనేది ఒక అంచనా వేసుకోవచ్చు. -వీకెండ్స్‌లో కాకుండా రద్దీ తక్కువగా ఉండే రోజుల్లో డీమార్ట్‌ను సందర్శించండి. నెల ప్రారంభంలో ఉద్యోగులకు జీతాలు వస్తాయి గనుక డీమార్ట్‌లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో తొలివారంలో వెళ్లకపోవడం మంచిది. సోమవారం, మంగళవారాల్లో రద్దీ తక్కువగా ఉంటుంది. ఆ రోజుల్లో వెళితే సౌకర్యవంతంగా షాపింగ్ చేసుకోవచ్చు-డీమార్ట్ సొంత బ్రాండ్ ఉత్పత్తులపై దృష్టి పెట్టండి. వీటి ధరలు మరింత తక్కువగా ఉంటాయి. అలాగే గడువు తేదీ ముగుస్తున్న వస్తువులపై భారీ తగ్గింపులను డీమార్ట్ అందిస్తోంది. దీంతో అలాంటి వస్తువుల గురించి ఒకసారి చెక్ చేయండి.

# 351 పరుగులు చేసినా ఓటమి.. ఆ నిర్ణయమే టీమిండియా కొంపముంచిదా..?




వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో టీమిండియా 351 పరుగులు చేయడం చూసినప్పుడు విజయం దాదాపు ఖాయమనే పరిస్థితి కనిపించింది. భారీ స్కోరు ఉన్నా దానిని కాపాడుకోవడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. వెస్టిండీస్ బ్యాటర్లను ఒత్తిడిలోకి తీసుకురావాల్సిన సమయంలో బౌలింగ్ విభాగం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అనుభవ లేమి, డ్యూ ప్రభావం, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్ పరిస్థితులు భారత బౌలర్ల పనిని మరింత కష్టతరం చేశాయి. చివరి దశలో తీసుకున్న బౌలింగ్ నిర్ణయం కూడా మ్యాచ్‌పై ప్రభావం చూపింది.351 పరుగులు చేసినా డిఫెండ్ చేసుకోలేకపోవడం టీమిండియాకు ప్రధాన సమస్యగా మారింది. భారీ లక్ష్యాన్ని కాపాడుకోవాలంటే కీలక దశల్లో వికెట్లు తీయాల్సి ఉంటుంది. కానీ వెస్టిండీస్ బ్యాటర్లు భారత బౌలింగ్‌పై ఆధిపత్యం ప్రదర్శించారు.డ్యూ ప్రభావం కూడా బౌలర్లకు ఇబ్బందులు తెచ్చింది. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పరుగులు నియంత్రించడం మరింత కష్టమైంది. ఈ పరిస్థితుల్లో బౌలింగ్ అనుభవం కీలకంగా మారింది. భారత బౌలింగ్ విభాగంలో ఆ అనుభవం కొంత తక్కువగా కనిపించింది.మ్యాచ్ చివరి దశలో తీసుకున్న నిర్ణయం కూడా చర్చకు వచ్చింది. సిరాజ్ )కు బదులుగా బ్రార్ (దీత్ఖుతీ), కాంబోజ్ లకు బౌలింగ్ బాధ్యతలు ఇవ్వడం టీమిండియాకు ప్రతికూలంగా మారింది. ఈ దశలో వారు భారీగా పరుగులు సమర్పించడంతో వెస్టిండీస్ లక్ష్యానికి చేరువైంది.మరోవైపు వెస్టిండీస్ కెప్టెన్ హోప్ ( అద్భుతంగా ఆడి మ్యాచ్‌ను తమ జట్టు వైపు తిప్పారు. భారత బౌలర్లపై ఒత్తిడి పెరిగిన సమయంలో అతని ఆటతీరు కీలకంగా మారింది. ఫలితంగా 351 పరుగుల భారీ స్కోరు కూడా టీమిండియాకు విజయాన్ని అందించలేకపోయింది.ఈ మ్యాచ్‌లో భారత ఓటమికి ఒక్క కారణాన్ని మాత్రమే చెప్పలేం. బౌలింగ్ అనుభవం, డ్యూ ప్రభావం, పిచ్ స్వభావం, చివరి దశలో బౌలర్ల ఎంపిక ఇలా అన్నీ కలిసి ఫలితాన్ని మార్చాయి.

# ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు




ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖీజ (ఖఅశీష ¯శీబతీ జబర్‌శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖీజ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ? ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖీజ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖీజ లేదా ఖీజ ఖజూూఖవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

సోమవారం,
అక్టోబర్ 05 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## అతనితో పని చేయడం, స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎంతో ప్రత్యేకం



కథ ఎంత ముఖ్యమో.. ఆ కథలో భాగమయ్యే నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా అంతే ముఖ్యమని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ చిత్రసీమలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. ఇటీవల 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ.. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి నటించిన 'పాకెట్ నోవెల్' కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. ఈ సినిమా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. సినిమా షూటింగ్ అనేది కేవలం కెమెరా ముందు నటించడం మాత్రమే కాదని.. ఒక బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణించడం, వారితో ఎన్నో అనుభవాలను పంచుకోవడం కూడా అందులో భాగమేనని ఆమె పేర్కొన్నారు. కొన్ని సినిమాలు చేస్తున్న సమయంలో ఆ చిత్ర బృందమే ఒక ప్రత్యేకమైన ప్రపంచంలా మారిపోతుందని మాళవిక తెలిపారు. పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు.పాకెట్ నోవెల్ కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. షూటింగ్ సమయంలో నటీనటులు, సాంకేతిక బృందం కలిసి ఎక్కువ సమయం గడుపుతారని.. రోజులో ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటారని మాళవిక వివరించారు. ఈ క్రమంలోనే చిత్ర బృందంలోని వ్యక్తులు తెలియకుండానే కుటుంబ సభ్యుల్లా మారిపోతారని ఆమె అభిప్రాయపడ్డారు. 'పాకెట్ నోవెల్'లో విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని మాళవిక

## ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాస్ కన్నుమూత



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రయోగాల మాంత్రికుడిగా పేరుగాంచిన ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో సినీ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది.సినీ ప్రస్థానం.. ప్రయోగాల బాటసింగీతం శ్రీనివాసరావు 1931 సెప్టెంబర్ 21న నెల్లూరు జిల్లా ఉదయగిరిలో జన్మించారు. కేవలం దర్శకుడిగానే కాకుండా రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, నటుడిగా బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిన ఆయన తెలుగుతో పాటు పలు ఇతర భాషల్లో కలిపి మొత్తం 60కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు.సినిమా రంగంలో విభిన్నమైన ప్రయోగాలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. మాటలు (డైలాగులు) లేకుండా మూకీ తరహాలో ఆయన రూపొందించిన పుష్పక విమానం చిత్రం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే ఆదిత్య 369, భైరవద్వీపం, విచిత్ర సోదరులు, మయూరి, మైఖేల్ మదన కామరాజు, అపూర్వ సహోదరులు, సొమ్మొకడిది సోకొకడిది వంటి ఎన్నో చిరస్మరణీయ చిత్రాలను ప్రేక్షకులకు అందించారు.సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన చివరి చిత్రం సింగ్ గీతం 94 ఏళ్ల వయసులో కూడా ఆయన దర్శకత్వ బాధ్యతలు చేపట్టి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. చలనచిత్ర రంగానికి ఆయన చేసిన విశేష సేవలకు గాను రెండు జాతీయ పురస్కారాలు, 5 నంది అవార్డులతో పాటు పలు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. విలక్షణ దర్శకుడిగా భారతీయ తెరపై తనదైన చెరగని ముద్ర వేసిన సింగీతం శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు.సినీ ప్రముఖుల సంతాపంసింగీతం శ్రీనివాస్ మృతిపై ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.. ఆయన ఇక లేరనే వార్త తనకు చాలా బాధాకలిగించిందన్నారు. ఆదిత్య 369, పుష్పక విమానం,

## మరీ ఎక్కువ అందంగా ఉందని సినిమాల్లో నుంచి తీసేశారు.



కేవలం అందంగా ఉన్నందుకే ఆమె అనేక సినిమాల నుండి తిరస్కరించబడింది. చాలా మంది దర్శకులు ఆమెను ఒక 'మెయిన్‌స్ట్రీమ్' నటిగా భావించి నిరాకరించారు. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ నటి దియా మిర్జా. నటి దియా తండ్రి జర్మన్ , తల్లి బెంగాలీ. ఆమె తల్లి తన జర్మన్ తండ్రికి విడాకులు ఇచ్చి తిరిగి వివాహం చేసుకున్నారు. ఈ కారణంగా, దియా తన ఇంటిపేరుగా తల్లిదండ్రులిద్దరి ఇంటిపేర్లను ఉపయోగించరు.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.మాధవన్, రీమా సేన్ నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'మిన్నలే' హిందీ రీమేక్ 2001లో విడుదలైంది. 'రెహనా హై తేరే దిల్ మే' చిత్రంలో మాధవన్ సరసన నటించడం ద్వారా నటి దియా హిందీ చిత్రసీమలో కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో మాధవన్, దియాల మధ్య కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకుని, సినిమాను విజయవంతం చేసింది.తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. తొలి చిత్రంలోనే దియా అందం, నటన గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ, ఈ నటి అనేక తిరస్కరణలను ఎదుర్కొంది. నటి దియా మీర్జా మంచి కథలతో కూడిన అర్థవంతమైన చిత్రాలలో నటించడానికి చాలా ఆసక్తి చూపింది. కానీ, ఆమె చాలా అందంగా ఉన్నందున ఆ పాత్రకు సరిపోదని చెబుతూ చిత్ర దర్శకులు ఆమెను తిరస్కరించారు. ఈ విషయాన్ని స్వయంగా బయటపెట్టింది. "దర్శకులు నన్ను 'మెయిన్‌స్ట్రీమ్'





నటుడు శ్రీకాంత్ మేక, తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రస్థానంపై గతంలో ఓ ఇంటర్వ్యూలో అనేక ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడుతూ, ప్రేమకు నిర్వచనం అండర్‌స్టాండింగ్ అని స్పష్టం చేశారు.

## శ్రీకాంత్, ఊహాల ప్రేమకథ ఎలా మొదలయ్యిందో తెలుసా..

కేవలం ఆకర్షణతో కూడిన ప్రేమ శాశ్వతం కాదని, నమ్మకం, పరస్పర అవగాహన బంధాన్ని బలపరుస్తాయని ఆయన వివరించారు. తన సతీమణి ఊహతో ప్రేమ వివాహం చేసుకోవడానికి గల కారణాలను పంచుకున్నారు. ఇద్దరూ కలిసి నాలుగు సినిమాలు చేయగా, ఊహ మెంటాలిటీ, ఆమె సాఫ్ట్ నేచర్ తనకు బాగా నచ్చాయని, తనలో కనిపించిన ఆ లక్షణాలే ఆమె పట్ల ప్రేమకు దారితీశాయని చెప్పారు. శ్రీకాంత్ తన వంటల అభిరుచి గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఇంట్లో వంటగదిలోకి వెళుతుంటారా అని అడగ్గా, ఇంట్లో కాదు కానీ, తన స్వగ్రామం కర్ణాటకలోని గంగావతిలో స్నేహితులతో కలిసి వంటలు చేస్తుంటానని తెలిపారు. అక్కడ తమకు ఒక హౌస్ ఉందని, స్నేహితులతో వెళ్లినప్పుడు బయట నుంచి తెప్పించుకోవడం కాకుండా, స్వయంగా వంట కార్యక్రమాలు పెట్టుకుంటామని చెప్పారు. పప్పుచారు, చికెన్ వంటివి కూడా వండుతానని, తన భార్య ఊహకు ఫోన్ చేసి వంట పద్ధతులు కనుక్కుంటానని సరదాగా వెల్లడించారు.తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ, తనకు బాగా నచ్చిన దర్శకులలో కె. రాఘవేంద్ర రావు, కృష్ణవంశీ ముందుంటారని చెప్పారు. ఈవీవీ సత్యనారాయణ, కృష్ణారెడ్డి, విశ్వనాథ్ అందరూ ఇష్టమే అయినా, కృష్ణవంశీతో తనకు ఎక్కువ ఫ్రెండ్షిప్ ఉందని, "ఒరే ఒరే" అనుకునేంత చనువు

## ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

## సింగర్స్ లేరని ఆ సినిమాలో పాట పాడిన త్రివిక్రమ్..



దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో హీరో వెంకటేశ్ నటిస్తున్న లేటేస్ట్ మూవీ ఆదర్శ కుటుంబం. ఈ చిత్రాన్ని త్వరలోనే అడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో పాల్గొంటున్న త్రివిక్రమ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్‌లో అరుదైన గాయకుడిగా మారిన సంఘటనలను, అలాగే తన వ్యక్తిగత అభిప్రాయాలను ఈ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన నువ్వే నువ్వే చిత్రంలోని "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాట ప్రారంభ కోరస్‌ను తానే పాడినట్లు వెల్లడించారు. ఈ పాట రికార్డింగ్ సమయంలో రాత్రి బాగా పొద్దుపోవడంతో, గాయకులు ఎవరూ అందుబాటులో లేరు. మరుసటి రోజు చిత్ర యూనిట్ ఊటీలో షూటింగ్‌కు బయలుదేరాల్సి ఉండటంతో సమయం తక్కువగా ఉండేది. అప్పటి పరిస్థితులలో నేరుగా రికార్డింగ్ చేసుకునే సాంకేతికత కూడా అందుబాటులో లేకపోవడం వల్ల, సంగీత దర్శకుడు కోటితో కలిసి త్రివిక్రమ్ స్వయంగా ఆ పాటలోని కొన్ని లైన్లను ఆలపించారు. "పాపంరో పాపాయిరో" వంటి నాలుగు లైన్ల లిరిక్స్ మాత్రమే తాను పాడానని, "కంప్యూటర్స్, ఆర్ట్స్, సైన్స్" పాటలోని ప్రధాన భాగాన్ని మాత్రం గాయకులే పాడారని త్రివిక్రమ్ స్పష్టం చేశారు. ఈ సంఘటన ఆయన సినీ

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224